www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
శనివారం

# వెలుతురు

రంగారెడ్డి। 27, జనవరి 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 248, పేజీలు: 12, వెల: రూ.5/-

## గణతంత్ర వేడుకలో పాల్గొన్న జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్

**దేవరకొండ, వెలుతురు, జనవరి 26:** శుక్రవారం రోజున తాటికోల్ గ్రామ పంచాయితీలో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు జరుపుకుంటున్న సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ మహిళా అధ్యక్షురాలు, భారత్ జోడో యాత్రి, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, టీపీసీసీ ప్రచార కమిటీ ఎక్సక్యూటివ్ మెంబర్, జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్ గారు, మరియు వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.





## ఘనంగా గణతంత్ర వేడుకలు

- కర్తవ్యపథ్‌లో జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న శకటాలు..సైనిక విన్యాసాలు
- సత్తా చాటిన యుద్ధ ట్యాంకులు..ఆయుధ సంపత్తి
- ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్
- అమర జవాన్లకు నివాళి అర్పించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి26(వెలుతురు):** దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మువ్వన్నెల జాతీయజెండా ఆవిష్కరించారు.కర్తవ్యపథ్‌కు చేరుకున్న తర్వాత రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకి ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ హాజరయ్యారు. ముర్ముతో కలిసి మాక్రాన్ సంప్రదాయ గుర్రపు బగ్గీలో వేదిక వద్దకు వచ్చారు. దాదాపు 38 ఏళ్ల తరువాత గణతంత్ర వేడుకల్లో బగ్గీని వినియోగించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దంపతులు, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నిర్మల సీతారామన్ తదితరులు హాజరయ్యారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉదయాన్నే జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని సందర్శించి, నివాళులర్పించారు. తరువాత సైనికుల కవాతు, శకటాల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సుమారు 13,000 మంది అతిథులు ఈ వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. మొదటిసారి సుమారు 100 మంది మహిళా కళాకారులు భారతీయ సంగీత వాద్య పరికరాలైన శంఖం, నాదస్వరం,

మిగతా.. 2లో




## ఆకట్టుకున్న తెలంగాణ శకటం

**న్యూఢిల్లీ,జనవరి26(వెలుతురు):** దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనికుల కవాతు, శకటాల ప్రదర్శన జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, అభివృద్ధి తదితర అంశాలను చూపిస్తూ శకటాల ప్రదర్శన జరిగింది. తెలంగాణకు చెందిన శకటం విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణ పోరాట యోధుల థీమ్‌తో దీన్ని రూపొందించారు. పల్లెటూరు వాతావరణాన్ని ప్రతిబింబించేలా డిజైన్ ఉంది.

## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన

- నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు
- గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు
- ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం
- పథకాల అమలు..హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు
- టిఎస్‌పీఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,జనవరి26(వెలుతురు):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు లభించాలనే లక్ష్యంతో పని చేస్తోందని' తమిళి సై సౌందర రాజన్ సందేశం ఇచ్చారు. గత పదేళ్లలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, అప్పటి సీఎం కేసీఆర్ మధ్య పడలేదు. ఈ విషయాన్ని తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె జెండా ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ..రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించిన సమయంలో ప్రజల తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తితో, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరినప్పుడు, ఆ పాలనకు చరమగీతం పాడే అవకాశం ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. గత 10 ఏళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, నియంతృత్వ

మిగతా.. 2లో



## రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

- సిఎం రేవంత్ తదితరుల హాజరు
- ఎప్పటిలాగే బిఆర్ఎస్ నేతల గైర్హాజరు

**హైదరాబాద్,జనవరి26(వెలుతురు):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆతిథ్యం ఇవ్వగా.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రంలోని ప్రముఖులను గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానించి తేనీటి విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్న విషయం తెలిసిందే. అయితే ఈ కార్యక్రమానికి

మిగతా.. 2లో




## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి26(వెలుతురు):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితా రామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీకుమారి, అనితా రాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. రెండురోజుల కిందట టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్‌రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు. టీఎస్‌పీఎస్‌పీ నిబంధనల ప్రకారం చైర్మన్‌గా.. కమిషన్ సభ్యులుగా నియమితులైన వారు 62 ఏండ్లు వచ్చేవరకు మాత్రమే పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉంది. అలాగే ఆరేళ్ల పాటు మాత్రమే ఆ పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. 1962లో డిసెంబర్3న జన్మించిన మహేందర్‌రెడ్డికి



ప్రస్తుతం ఆయనకు 61 సంవత్సరాలు. ఇంకో 11 నెలలు ఆయనకు 62 సంవత్సరాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన 11 నెలల పాటు పదవిలో కొనసాగనున్నారు.



## పార్లమెంటులో ప్రజాగళం వినిపించాలి

- రాష్ట్రం కోసం పనిచేసేది బీఆర్ఎస్ మాత్రమే
- ఎంపిలకు దిశానిర్దేశం చేసిన కెసిఆర్
- త్వరలోనే ప్రజల్లోకి వస్తానని వెల్లడి

**గజ్వేల్,జనవరి26(వెలుతురు):** త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా.. 2లో



## లోక్‌సభ ఎన్నికల తరవాత బిఆర్ఎస్ ఔట్

- ఆ పార్టీ కనుమరుగు కావడం ఖాయం
- అధికారంలో ఉండగా అడ్డగోలు దుర్వినియోగం
- మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు

**సూర్యాపేట,జనవరి26(వెలుతురు):** లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ మరింత బల హీన పడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర రాజకీయాలలో బీఆర్ఎస్ మరుగున పడుతుందని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 14 సీట్లు రావడం ఖాయమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి రెండు, మూడు సీట్లే వస్తాయని అన్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందన్నారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు నిధుల విడుదలపై బీఆర్ఎస్ నేతలు అబద్దాలు ఆడుతున్నారని ఉత్తమ్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్ పార్టీ, పార్లమెంట్ తర్వాత భూస్థాపితం అవుతోందని అన్నారు. శక్రవారం సూర్యాపేట జిల్లా పల్కవీడు మండలం జాన్‌పహాడ్ సైదులు దర్గా వార్షిక ఉత్సవాల్లో

మిగతా.. 2లో

## విడుతల వారీగా అందుబాటులోకి 2,375 బస్సులు

- మహాలక్ష్మితో మహిళలకు ఉచిత ప్రయాణం
- ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి26(వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీలో విడుతల వారీగా 2,375 బస్సులను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కేంద్ర కార్యాలయం బస్ భవన్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. టీఎస్‌ఆర్టీసీని ఆదరిస్తోన్న ప్రజలకు, సంస్థ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా భారత దేశానికి వచ్చిందని, ప్రతి పౌరుడు దేశ పురోభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. నేటి తరంలో దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రతి రోజు ఉదయం 11 గంటలకు బస్ భవన్‌లో జాతీయ గీతలాపన చేస్తున్నామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా




నిలిచే ఈ మహోత్తర కార్యక్రమాన్ని జోన్, ఆర్ఎం కార్యాలయాలతో పాటు డిపోలకు విస్తరించాలని టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన

మిగతా.. 2లో

## కాళేశ్వరంపై దర్యాప్తునకు సిద్ధం

- హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ
- విచారణ ఫిబ్రవరి 2కు వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్,జనవరి26(వెలుతురు):** కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. దర్యాప్తునకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు, 4గురు ఎస్ఐలతో పాటు సిబ్బంది కావాలన్నారు. సీబీఐ అధికారుల కౌంటర్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఫిబ్రవరి 2న మరోసారి విచారణ చేస్తామని పేర్కొంటూ తదుపరి




విచారణ ఆరోజుకు వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశిస్తే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీబీఐ తెలిపింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని, ఉత్తర ప్రత్యుత్తరాలు జరగలేదని హైకోర్టుకు తెలియజేసింది. కాళేశ్వరంలో అవినీతిపై

మిగతా.. 2లో

# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన

మొదటిపేజీ తరువాయి..
ధోరణితో వ్యవహరించారు. అది సహించని తెలంగాణ సమాజం ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమ తీర్పు ద్వారా బుద్ధి చెప్పింది. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. అహంకారం, నియంతృత్వం వెల్లడైన ఈ తీర్పుతో స్పష్టమైంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కార్యాచరణ ప్రారంభమైంది. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారింది. వ్యవస్థలు గాడి తప్పాయి. అన్నింటినీ సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ప్రభుత్వ ప్రాధాన్యం. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యతని గవర్నర్ అన్నారు. గత పదేళ్ల పాలకుల వైఫల్యంతో యువతకు ఉపాధి, ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం జరిగింది. యువత విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన ప్రక్రియ జరుగుతోంది. ప్రక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈ విషయంలో యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దు. రైతుల విషయంలో తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. వరంగల్ డిక్లరేషన్ అమలుకు కార్యాచరణతోపాటు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే చిన్న సన్నకారు రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగింది. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు సామాన్యులకు అందుబాటులో లేదు. కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి మొన్నటి వరకు ఉండేది. పేదల కన్నీళ్లు తుడిచే నాధుడు లేని పాలన గతంలో చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనలో ఉంది. ప్రజా సమస్యలు ఆలకించేందుకు మంత్రులు అందుబాటులో ఉన్నారు. సచివాలయంలోకి సామాన్యుడు వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన పాలన మొదలైంది. ప్రజల హక్కులను, స్వేచ్ఛను గౌరవించే పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా పాలన అడుగులు వేస్తోంది అని' తన గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రసంగించారు. భిన్న జాతులు, మతాలు, కులాల సమాహారంగా ఉన్న దేశంలో అందరినీ ఐక్యం చేసి, భారతజాతిగా నిలబెట్టిన ఘనత మన రాజ్యాంగానికి దక్కుతుంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఒక లిఖిత రాజ్యాంగం రాసుకుని 74 ఏళ్ల దిగ్విజయంగా ఆ రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశం ముందుకు సాగడం నిజంగా ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్యం, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ఎప్పుడూ ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరం కాదు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ స్పృహతో పని మొదలు పెట్టింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో పని చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన క్షణం నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలులోకి వచ్చిన విషయం మీకు తెలుసు. దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళా సోదరి మణులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరం. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, వ్యవస్థలు గాడి తప్పినా అన్నింటినీ సంస్కరించుకుంటూ, సరిదిద్దుకుంటూ ముందుకు వెళ తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేలా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. అందుకే డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించాం. ఈ కార్యక్రమంలో 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా, ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రస్తుతం శాఖల వారిగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు కావడం, గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40,232 కోట్ల మేర పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, వారి బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి... తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నాను. మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సచివాలయంలో సామాన్యుడు సైతం వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా పాలన అడుగులు వేస్తోంది. ఆయన ఆలోచనల స్ఫూర్తితో ఇక ముందు కూడా పాలన సాగాలని, అభివృద్ధిలో తెలంగాణ అత్యున్నత శిఖరాలకు చేరాలని... సంక్షేమంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని మనసారా కోరుకుంటున్నాను. అంటూ అంబేద్కర్ చెప్పిన కొటేషన్‌తో తన ప్రసంగాన్ని గవర్నర్ ముగించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

# లోక్‌సభ ఎన్నికల తరవాత బిఆర్ఎస్ ఔట్

మొదటిపేజీ తరువాయి..
పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 13–14 లోక్‌సభ స్థానాలలో విజయం సాధిస్తుందని, ఒకటి, రెండు స్థానాలకు బీఆర్ఎస్ పరిమితమవు తుందని చెప్పారు. తెలంగాణలో లోక్‌సభకు ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉందని ఆయన ఉద్ఘాటించారు.

గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాబోయే లోక్‌సభ ఎన్నికలకు మార్గదర్శకాలను సూచించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 13–14 సీట్లు గెలవడం ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తెలంగాణ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని చేపడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలన ప్రజలను మోసం చేసి, ప్రజా సంపదను దోచుకుందని, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. 50 రోజుల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అన్ని శాఖలపై సమీక్షలు నిర్వహించామని, ప్రతి సమీక్షా సమావేశంలో వెల్లడైన అంశాలు దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆయన అన్నారు. ముఖ్యంగా నీటి పారుదల, పౌర సరఫరాలు, విద్యుత్, మిషన్ భగీరథ తదితర అన్ని శాఖలు భారీగా అప్పుల్లో కూరుకుపోయాయని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అన్ని అక్రమాలపై విచారణ ప్రారంభించిందని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.94,000 కోట్లకు పైగా ఖర్చు చేశారని, లక్ష ఎకరాలు కూడా లేని ఆయకట్టును సృష్టించారని, ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. అదే విధంగా పాలమూరు రంగారెడ్డికి రూ.25 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేసినా సాగునీరు అందలేదన్నారు.

భద్రాద్రి యాదాద్రి పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టిందన్నారు. పేదలకు బియ్యం, సరుకులు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆర్థికంగా చితికిపోయి భారీ అప్పులు చేసి వేల కోట్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

మిషన్ భగీరథ భారీ కుంభకోణమని రూ.40 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినా గత బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు, నీళ్లు ఇవ్వలేక పోయారన్నారు. పైపులైన్లు వేయడం, నీటి వనరుల కల్పన, ఇతర పనుల సాకుతో హడ్కో, నాబార్డు తదితర సంస్థల నుంచి భారీగా రుణాలు తీసుకున్నారని తెలిపారు. కానీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఏమీ చేయలేదని లోక్‌సభ ఎంపీగా తాను మిషన్ భగీరథపై పార్లమెంట్‌లో ప్రశ్న లేవనెత్తినప్పుడు అప్పులు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యానని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా వేసవి కాలం రాకముందే ప్రజలు నీటి ఎద్దడితో అల్లాడుతున్నారని, మిషన్ భగీరథ వైఫల్యానికి ఇదే నిదర్శనమని అన్నారు. తాను ఎలాంటి రాజకీయ ఆరోపణలు చేయడం లేదని, మంత్రిగా, కాంగ్రెస్ నేతగా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడం తన బాధ్యత అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎటువంటి పరిణామాలకు భయపడకుండా ప్రజా ధనాన్ని వృధా చేసిందని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు ఇస్తామంటూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జాన్ పహాడ్ సైదులు దర్గాతో తన సుదీర్ఘ అనుబంధాన్ని గురించి మాట్లాడారు.

యాత్రికుల కోసం వసతి, తాగునీరు, రోడ్లు మరియు సౌకర్యాలతో సహా సౌకర్యాల కల్పనకు ఒక కోటి రూపాయలను కేటాయిస్తున్నామని తెలిపారు. మరో రెండు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని మతాల ప్రజలు ప్రతి సంవత్సరం సందర్శించే జాన్ పహాడ్ దర్గా ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

మొదటిపేజీ తరువాయి..
నగారాలను వినిపించారు. సంప్రదాయ బ్యాండ్‌కు బదులుగా శంఖం, నాదస్వరం, నగారాతో ప్రదర్శన ఇచ్చారు. మొత్తం మహిళలతో కూడిన ట్రై సర్వీస్ బృందం కర్తవ్య మార్గ్‌లో కవాతు



చేయడం ఇదే మొదటిసారి. నారీ శక్తి పేరుతో మహిళా పైలెట్లు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సిఏపిఎఫ్) మహిళా సిబ్బంది ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం శకటాలను ప్రదర్శించారు. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ముర్ము, మాక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. కర్తవ్యపథ్‌లో భారతీయ కళాబృందాలు పరేడ్‌ను ప్రారంభించగా.. 25 శకటాల ప్రదర్శన నిర్వహించాయి.




అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని భారత్ ప్రదర్శించింది. పరేడ్‌లో ఫ్రాన్స్ సైనిక బలగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 20 భీష్మ యుద్ధట్యాంకులు, అధునాతన నాగ్ మిసైల్ సిస్టమ్, పినాక మల్టీ బ్యారెల్ సిస్టమ్ కలర్‌ఫుల్‌గా నిలిచింది. అడ్వాన్స్‌డ్ రేడియో ఫ్రీక్వెన్సీ సిస్టమ్ ప్రదర్శించగా..భారత సైనికశక్తిని మాక్రాన్‌కు ప్రధాని మోదీ వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో గణతంత్ర వేడుకల పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరినీ దృష్టిని ఆకర్షించింది.. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఈ శకటాన్ని సిద్ధం చేసింది..శకటంపై ప్రధానంగా తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్‌బోర్డులు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగించే తీరును బొమ్మలుగా రూపొందించారు..ఇక్కడ చదివిన పిల్లలు డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లుగా మారినట్లు చూపించారు..ఈ ఇతివృత్తంపై 55 సెకెన్ల థీమ్‌సాంగ్‌ను రూపొందించగా..శకటం అతిథుల ముందు సాగేటప్పుడు ఈ పాట ప్లే అయ్యింది. ఇకపోతే భారత పార్లమెంట్ ఆవరణలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయ్. స్పీకర్ ఓం బిర్లా... జాతీయ జెండాను ఆవిష్కరించి... పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. రతిపబ్లిక్ డే సందర్భంగా పంజాబ్‌లోని వాఘా సరిహద్దుల్లో దేశం మీసం మెలేసింది. తమ శక్తిని చూడండంటూ భారత సైనికులు రోషం, పౌరుషం చూపించారు. పందెం పుంజుల్లా కవాతు చేశారు. ః÷ూఈ సైనికులు చేసిన విన్యాసాలు శివ తాండవాన్ని తలపించాయ్. భారత సైనికుల శక్తిని కళ్లకు కట్టాయి. ప్రతిరోజు వాఘాలో బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం జరుగుతుంది. కానీ గణతంత్ర దినోత్సవం రోజు జరిగే వేడుకలు మాత్రం చాలాచాలా స్పెషల్. ఇక్కడ జరిగే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం చూడడానికి నిజంగా రెండు కళ్లు సరిపోవు. రెండు దేశాల సైనికులు ఎదురుపడి పరస్పరం సెల్యూట్ చేసుకోవడం చూస్తుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. దేశం మొత్తం గణతంత్ర దినోత్సవ శోభతో కళకళలాడుతోంది. రాజధాని ఢిల్లీతోపాటు ప్రధాన నగరాలన్నీ విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్నాయ్.

## మెట్రో రెండో దశకు సిఎం ఆమోదం

### 70కిలోమీటర్లకు ప్రతిపాదనలు సిద్ధం: మెట్రో ఎండి

హైదరాబాద్,జనవరి26(వెలుతురు): మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినట్లు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ 70 కిలోమీటర్ల మేర రెండో దశలో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనికి సంబంధించిన ట్రాఫిక్ సర్వేలు, డీపీఆర్‌ల తయారీ శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్రో రైలు భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



అనంతరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రగతిని సంస్థ ఎండీ వివరించారు. ఫేజ్–2లో చేపట్టబోయే మెట్రో సేవలు రాజధానిలోని అన్ని వర్గాలకు అందుతాయని వెల్లడించారు. సంస్థ ఇంజినీర్లు, ఉద్యోగులు తమను తాము పునరంకితం చేసుకోవాలని, వినూత్న మార్గంలో కొత్త శక్తితో పనిచేయాలని ఎన్వీఎస్ రెడ్డి కోరారు.

## రేవంత్ ప్రభుత్వం చక్కగా పనిచేస్తోంది..

### మాజీమంత్రి, కాంగ్రెస్ నేత జానారెడ్డి కితాబు

హైదరాబాద్,జనవరి26(వెలుతురు): రేవంత్ రెడ్డి సర్కార్ నెలరోజుల పాలను విజయవంతంగా పూర్తి చేసుకుని ముందుకు సాగుతోంది. ఈనెలరోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అలాగే మిగిలిన ఐదు గ్యారెంటీలను వీలైనంత త్వరగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదిలా ఉండగా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెల రోజుల పాలనపై కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నెలరోజుల పాలన చూస్తుంటే.. సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం.. ప్రజా పాలన ఒరవడితో ముందుకు వెళుతోందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మధ్యన ఉందన్న భావన కల్పిస్తుందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని.. మేధావులు, ప్రజాసంఘాల, పార్టీల సలహాలు.. సూచనలు తీసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. రేవంత్ ప్రభుత్వం.. గత పరిస్థితులను వివరిస్తూ, సమస్యలు అధిగమించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు రాత్రిం బవళ్ళు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. ఈ ప్రజాపాలనలో నా వంతు పాత్ర నిర్వహిస్తాను. గతంలో నేను నాయకత్వం వహించినప్పటికీ.. ఇప్పుడు పార్టీ కార్యకర్తగా పనిచేస్తాను. నా పనితీరు ప్రతీకార్యకర్తకు ఆదర్శంగా ఉండేలా పనిచేస్తా. నా అనుభాన్ని, సలహాలను ప్రభుత్వానికి, ప్రజలకు ఇవ్వడానికి నేను ఎప్పుడూ సిద్ధమే. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నేను పదేళ్ల కింద చెప్పినవే ఇప్పుడు నిజమయ్యాయి. అప్పులు, హామీలు, సంస్కారం, ప్రజాస్వామ్యం, పతకాలపై గత ప్రభుత్వాన్ని.. నేను అనాడే హెచ్చరించాను. అప్పులు, విద్యుత్ కొనుగోళ్ళు భవిష్యత్‌కు ప్రమాదమని నేను చెప్పింది నేడు నిజమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నాను. కాంగ్రెస్‌ను గెలిపించి.. ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీసుకున్నారన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రతి కార్యకర్త చేసిన కృషి అద్వితీయమని కొనియాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచేలా.. ఇదే స్ఫూర్తితో పనిచేయాలన్నారు. అత్యధిక స్థానాలు గెలిచి సోనియా గాంధీకి కానుకగా ఇద్దామన్నారు. ప్రజలందరికీ జానారెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్లమెంటులో ప్రజాగళం వినిపించాలి

మొదటిపేజీ తరువాయి..
మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉంటున్నాయన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాలన్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోటోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు. బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్ఎస్ నేత కే కేశవరావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడుతామన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.

## విడుతల వారీగా అందుబాటులోకి 2,375 బస్సులు

మొదటిపేజీ తరువాయి..
48 గంటల్లో సమర్థవంతంగా సంస్థ అమలు చేసిందని గుర్తు చేశారు. సంస్థకు చెందిన 7200 పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహాలక్ష్మి స్కీం విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పడానికి తనకెంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9 నుంచి ఇప్పటివరకు 11 కోట్ల మందికి పైగా మహిళా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామని, ఈ స్కీమ్‌ను ప్రతిరోజు సగటున 27 లక్షల మంది మహిళలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. టీఎస్ఆర్టీసీ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తుండడంతో ఇది సాధ్యమైతుందన్నారు. మహాలక్ష్మి స్కీమ్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా అమలుచేస్తున్నారని సంస్థ అధికారులను, సిబ్బందిని ప్రభుత్వం మెచ్చుకుందని పేర్కొన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సమకూర్చుకోవాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే 1325 డీజిల్, మరో 1,050 ఎలక్ట్రిక్ బస్సులు వాడకంలోకి తెస్తుందన్నారు. ఈ 2375 బస్సులు విడతల వారీగా అందుబాటులోకి వస్తాయి. వీటికి తోడు మరిన్ని కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ ప్లాన్ చేస్తుందన్నారు.

కొత్త బస్సుల్లో విధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్‌ను చేపడుతామన్నారు. కారుణ్య నియామకాల కింద 813 మంది కండక్టర్ల నియామక పక్రియను ప్రారంభిస్తామని, కరీంనగర్‌లో అపాయిట్మెంట్ లెటర్లను మంత్రి అందజేస్తారన్నారు. 80 మంది ఆర్టీసీ కానిస్టేబుళ్ల ట్రైనింగ్ ప్రస్తుతం కొనసాగుతోందన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో వారంతా విధుల్లో చేరుతారన్నారు. టీఎస్ఆర్టీసీ సిబ్బంది పెండింగ్ అంశాలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందని చెప్పారు. వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వివరించారు. సంక్రాంతికి సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేశారని, అదే స్ఫూర్తి, ఉత్సాహంతో రాబోయే మేడారం జాతరకు పనిచేయాలన్నారు. ఈ గణంతంత్ర వేడుకల్లో విధుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగ అధికారులకు మెడల్స్‌తో, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరాల్లో అత్యధిక యూనిట్లు సేకరించిన హాకీంపేట, చెంగిచర్ల, కంటోన్మెంట్ డిపో మేనేజర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## కాళేశ్వరంపై దర్యాప్తునకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..
దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేసినా సీబీఐ నుంచి స్పందన లేదని పేర్కొంటూ న్యాయవాది రామ్మోహన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సీబీఐ హైదరాబాద్ విభాగం హెడ్, ఐపీఎస్ అధికారి డీ కళ్యాణ్ చక్రవర్తి తన కౌంటర్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు రుణాలుగా ఇచ్చిన బ్యాంకుల కన్సార్షియం నుంచి సైతం ఎలాంటి ఫిర్యాదు అందలేదని హైకోర్టుకు తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై నేరుగా జోక్యం చేసుకుని దర్యాప్తు చేసే అంశంపై సీబీఐకి పరిమితులు ఉన్నాయని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఫిర్యాదులపై స్పందించలేదని పేర్కొన్నారు. పిటిషనర్ అందజేసిన ఫిర్యాదుపై పరిశీలన జరుపుతున్నామని, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఏంటని తేలాల్సి ఉందన్నారు. కేవలం రాష్ట్ర ఉద్యోగులే ఉంటే నేరుగా జోక్యం చేసుకోవడానికి తమకు అవకాశం ఉండదని తెలిపారు.


## రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

మొదటిపేజీ తరువాయి..
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గానీ.. ఆ పార్టీ తరఫున ముఖ్య నేతలెవ్వరూ హాజరుకాలేదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా కెసిఆర్ హాజరు కాలేదు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, గోరటి వెంకన్నలు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా గైర్హాజరు మాత్రం పరిపాటిగా వస్తోందనే విమర్శలు బీఆర్ఎస్‌పై గట్టిగానే వస్తున్నాయి. బీజేపీ నుంచి మాత్రం కొందరు కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నాంపల్లి పబ్లిక్ గాడంన్స్‌లో తమిళిసై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణ సాధించుకున్నామని గవర్నర్ గుర్తుచేశారు. ఇటు ఎట్ హోం కార్యక్రమం జరుగుతుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గవర్నర్ వ్యవస్థ రద్దు చేయాలి. గవర్నర్ బీజేపీ ప్రతినిధిలాగా మాట్లాడుతున్నారు. గణతంత్ర దినోత్సవ వేదికపై రాజకీయాలు మాట్లాడటం బాధాకరం. గవర్నర్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం' అని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు.

## గవర్నర్ పక్షపాత ధోరణి గమనిస్తున్నారు

### ఎమ్మెల్సీల ఎంపికపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్,జనవరి26(వెలుతురు): గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ వ్యవహరిస్తున్న పక్షపాత తీరును తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...



గవర్నర్ కోటా కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తమిళి సై తిరస్కరించారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రకటించిన ఆ ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాంను ఎలా అమోదించారని ప్రశ్నించారు. దాసోజు శ్రవణ్.. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడారని.. కుర్ర సత్యనారాయణ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రకటించిన ఆ ఇద్దరు నేతలకు రాజకీయ పరమైన సంబంధాలు ఉన్నాయని గవర్నర్ చెప్పారని.. ఇప్పుడేమో ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న కోదండరాంను గవర్నర్ ఎలా ఆమోదించారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన దాసోజ్ శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణలకు రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీ చేసిన కోదండరాంకు ఎలాంటి అడ్డంకి ఉండదా అని కేటీఆర్ ప్రశ్నించారు.








# చెక్కు చెదరని రాజ్యాంగం భారత్ సొంతం

**అత్యున్నత ప్రజాస్వామ్యానికి ప్రతీక భారత్**

**అంబేద్కర్ రాజ్యాంగంవల్లే సాధ్యమైంది**

**పద్మ అవార్డు గ్రహీతలకు అభినందనలు**

**తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ వెలుతురు జనవరి 26:** ప్రపంచంలోని ఎన్నో దేశాలు రాజ్యాంగాన్ని అనేక సార్లు మార్చుకున్నాయని, చెక్కు చెదరని భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్ దేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యున్నత ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిగా విలసిల్లుతోందంటే అది రాజ్యాంగంవల్లేనని తెలిపారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బండి సంజయ్ శుక్రవారం రోజున ఉదయం ఎంపీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం కరీంనగర్ లోని పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన బండి సంజయ్ కు అధికారులు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడంతోపాటు పలువురిని సత్కరించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు మన పూర్వీకులు ఎన్నో ఉద్యమాలు చేశారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్న భారతదేశానికి





సొంత రాజ్యాంగం ఉండాలని అందరూ భావిస్తే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకు అందించి ప్రపంచంలోనే ప్రజాస్వామ్యానికి తల్లిగా తీర్చిదిద్దారు.

ప్రపంచంలో చాలా దేశాలు ప్రజాస్వామిక దేశాలు అయ్యిండొచ్చు... కానీ అత్యున్నత ప్రజాస్వామ్య దేశం ఏదంటే ఠక్కున చెప్పే పేరు ఇండియానే. అంబేద్కర్ గారి వల్లే ఇంత గొప్ప పేరొచ్చింది. ఇంకా గొప్ప విషయం ఏమిటంటే ప్రపంచంలో అనేక దేశాలు రాజ్యాంగాన్ని మార్చుకున్నాయి. మనం మాత్రం రాజ్యాంగాన్ని 105 సార్లు సవరించుకున్నప్పటికీ రాజ్యాంగ స్ఫూర్తి మాత్రం చెక్కు చెదరలేదు. ఈరోజు దళిత, గిరిజన, అణగారిన వర్గాలకు ఓటు వేసే హక్కు వచ్చిందంటే... సమాజంలో సమాన హక్కులు వచ్చాయంటే అది అంబేద్కర్ గారి ప్రసాదించిన రాజ్యాంగ పుణ్యమే. మన ప్రధానమంత్రి మోదీ గారు నిండు పార్లమెంట్ లో "అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే నేను ప్రధాని కాగలిగాను"అని చెప్పారు. అంబేద్కర్ స్ఫూర్తితో మోదీగారు దేశాన్ని ఒకవైపు అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తూనే... మరోవైపు ప్రజాస్వామ్య ఫలాలు చిట్టచివరి వ్యక్తికి సైతం అందించాలనే తపనతో అవినీతిరహిత పాలన అందిస్తూ, భారత్ ను విశ్వగురు స్థానంలో నిలిపేందుకు నిరంతరం పాటుపడుతున్నారు.

అట్లాగే శుక్రవారం రోజున కేంద్రం పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవికి శుభాకాంక్షలు. అట్లాగే తెలంగాణ నుండి పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన కూరెళ్ల విఠలాచార్య, గడ్డం సమ్మయ్య, కేతావత్ సోమ్ లాల్, వేలు ఆనంద చారి, దాసరి కొండప్ప లకు తెలంగాణ ప్రజల పక్షాన శుభాభినందనలు.

### తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**లయన్స్ క్లబ్ కార్యాలయం సుష్మా హాస్పిటల్ వద్ద ఎగిరిన జాతీయ జండా**

**రోగులకు పండ్లు, పాలు, బ్రేడ్లు పంపిణీ**

**తూప్రాన్ వెలుతురు జనవరి, 26:** యావత్ భారత దేశ ప్రజలు జాతీయ జండా పండుగ ఘనంగా చేసుకోని స్వీట్లు పంపిణీ చేయడం మనందరి బాధ్యతగా భావించాలని డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ లు పేర్కొన్నారు. తూప్రాన్ లయన్స్ క్లబ్ కార్యాలయం అయిన సుష్మా హాస్పిటల్ అవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వంగ భాస్కర్ రెడ్డి జాతీయ జండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహలు మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ లోని రోగులకు పండ్లు పాలు బ్రెడ్ లు పంపిణీ చేశారు.




ఈ కార్యక్రమంలో లయన్ పుట్ట వెంకటేష్ డెకరేషన్, లయన్ జానకిరామ్, లయన్ లేడీ లయన్ డాక్టర్ సుష్మా దేవి, లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ వెంగలి సత్యనారాయణ, లయన్ కిష్టారెడ్డి, లయన్ రవి, లయన్ శ్రవన్ చారి, లయన్ కొక్కొండ శశి భూషణ్ రెడ్డి, లయన్ కొక్కొండ శ్రీధర్ రెడ్డి, లయన్ మణికంఠ రెడ్డి, లయన్ స్టేషన్ సురేష్, లయన్ అహమ్మద్, ఆశా జ్యోతీ లయన్ మల్లేష్, లయన్ డాక్టర్ శేఖర్ బాబు, లయన్ బొడ్డు బాస్కర్, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ సి. హెచ్ నగేష్, సుష్మా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉత్తమ సేవా పురస్కారం అవార్డ్ అందుకున్న

# ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) ఎ.నరేందర్ గౌడ్



**మెదక్, వెలుతురు జనవరి, 26:** నిషేధిత మాదక ద్రవ్యాలు, గంజాయి, పట్టివేత లో ఎక్సైజ్ శాఖ పరంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెదక్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) నరేందర్ గౌడ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార పత్రాన్ని అందుకున్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రం పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహమ్మద్ రజాక్, జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత లు సీఐ నరేందర్ గౌడ్ చేసిన సేవలు గుర్తించి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ ఎ.నరేందర్ గౌడ్ మాట్లాడుతూ వృత్తి పరంగా, శాఖ పరంగా అనేక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు మంచి గుర్తింపు తెచ్చుకున్న తనకు విధి నిర్వహణలో ఉత్తమ సేవా పురస్కారం అందించిన జిల్లా ఉన్నత అధికారులకు, తన మాతృ సంస్థ అయిన సహచర అబ్కారీ అధికారులకు సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముున్ముందు శాఖ పరంగా పకడ్బందీ గా హ్యూహాత్మకమైన పథకం ప్రకారం తమ శాఖ అధికారుల సహాయ సహకారాలతో ప్రభుత్వం నిషేధించిన గంజాయి నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు ఉత్తమ సేవా పురస్కారం దక్కినందుకు మిక్కిలి సంతోషంగా ఆనందంగా ఉందన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు : ఎస్సై కిష్టయ్య

**బోడుప్పల్ వెలుతురు జనవరి 26:** శుక్రవారం రోజున బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హేమ నగర్ కాలనీలో ఎస్ ఆర్ డి జి స్కూల్లో 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆట పోటీల్లో





సాంస్కృత కార్యక్రమాలలో మేడిపల్లి ఎస్సై కిష్టయ్య గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఎస్సై కిష్టయ్య పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కృషి ఫలితమే మనకు ఆగస్టు 15 మరియు జనవరి 26 ప్రతి భారతీయుడికి ఈ రెండు ఎంతో ముఖ్యమైన రోజులని, ఒక బ్రిటిష్ ప్రభుత్వం నుంచి మనకు స్వాతంత్రం వచ్చిన రోజు 15వ ఆగస్టు రోజు అయితే, 26వ జనవరి రోజు మనకు రాజ్యాంగబద్ధంగా పూర్తిస్థాయి భారత ప్రభుత్వం ఏర్పడిన రోజు అని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు, పిల్లలు మంచిగా చదువుకొని రేపు భారత భావి పౌరులు కావాలని చెప్పారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నా జీవితంలో కూడా ఎన్నో కష్టాలు వచ్చిన విద్యాభ్యాసం ఎక్కడ వదులుకోలేదు. నా జీవితంలో ఎస్ఐ ఉద్యోగాన్ని కూడా చాలా కష్టపడి చదివి సంపాదించుకున్నాను. మీరు కూడా భవిష్యత్తులో ఉన్నతమైన పదవుల్లో ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నా. ఈ కార్యక్రమంలో జోనల్ కో ఆర్డినేటర్ సుమలత, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, ఏజీఎం ఎస్.కె మోహినిద్దీన్, వైస్ ప్రిన్సిపల్ బండి ఉషారాణి, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.




# సంపాదకీయం..

## ఉచిత పథకాలపై ప్రజలే నిలదీయాలి!

అధికారం కోసం పాలకులు ప్రజలను ఓటు బ్యాంకుగా చేసుకుని పథక రచన చేస్తున్నారు. ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా పథకాలను రూపొందిస్తున్నారు. సంంక్షేమం అన్న ముసుగు తగిలించి దేశ, రాష్ట్ర ఖజానాలను గుల్ల చేస్తున్నారు. లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు. ఇలాంటి దుబారా పథకాలను నిలువరించాలి. ప్రజలు కూడా నిలదీయాలి. తమ చేతిక ఇఎముక లేదన్నట్లుగా నగదు జమ చేస్తున్నారు. ఎపిలో అయితే బటన్ నొక్కుడు..నగదు జమచేయడం నిత్యకృత్యంగా మారింది. తెలంగాణలో కూడా గత ప్రభుత్వం దళితబంధు, రైతుబంధు వంటి పథకాలతో బొక్కసాన్ని కొల్లగొట్టింది. అధికారం పోయాక ఇప్పుడు అవే పథకాలు అమలు చేయాలంటూ ప్రజలను రెచ్చగొడుతోంది. ఇది అభివృద్ధి, సంక్షేమం ఎలా అవుతుందో చెప్పలేకపోతున్నారు. ఇలాంటి పథకాలపై ప్రజలే నిలదేసేలా చైతన్యవంతులు కావాలి. ప్రజలు చెమటోడ్చి కట్టిన పన్నుల డబ్బులను ఇలా దుబారా చేయడంపై నిలదేసే రోజులు రావాలి. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే..పాలకులు అధికారం కోరుకుంటున్నారు. ఎంతకు తెగించి అయినా అధికారం లోకి రావడమే లక్ష్యంగా అనేకానేక ఉచిత పథకాల హామీలను గుప్పిస్తున్నారు. ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న విన్యాసాలతో దేశ,రాష్ట్రాల ఆర్థిక ముఖచిత్రం మారిపోతోంది. అభివృద్ధి పడకేస్తోంది. నిరుద్యోగం పెరుగుతోంది. వస్తూత్పత్తి పడిపోతోంది. నిరంతరంగా ఏదో ఒక పథకం పేరుతో నగదు బదిలీలు జరుగుతున్నాయి. దీనికి కాంగ్రెస్, బిజెపిలతో పాటు ప్రాంతీయ పార్టీల నేతలంతా బరి తెగిస్తున్నారు. పేదరికం నుంచి ప్రజలను బయటపడేసే ఉద్దేశ్యంతో చేస్తున్న ఆర్భాటాలతో పథకాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయి. 75 ఏళ్లు దాటినా ఇంకా పేదల పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారు. ఇలా నగదు బదిలీ పథకాలతో బొక్కసం గుల్ల చేస్తున్నారు. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వగలిగే స్థితిలో ఉండడం లేదు. ఉపాధి, ఉద్యోగరంగాలను బలోపేతం చేసే చర్యలు చేయడం లేదు. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా అందుకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆదుకోవడం లేదు. ఉన్న పరిశ్రమాలను మూసేస్తున్నారు. లాభాల బాటలో ఉన్న సంస్థలను తెగనమ్మే స్తున్నారు. దేశంలో ప్రజలు అన్నమో రామచంద్రా అంటున్నా పట్టించుకోవడం లేదు. రైతుబంధు, ఉచిత విద్యుత్, ఉపాధిహామీ, కిలోరూపాయి బియ్యంలాంటి పథకాలన్నీ దండగమారివే అయినా కొనసాగి స్తున్నారు. గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేళ మార్పునకు నాందీప్రస్తావన కావాలి. పేద ప్రజలకు తాము అధికారం లోకి వస్తే ఉచిత పథకాలతో లబ్ధిచేకూరుస్తామని రాజకీయ పార్టీలు, నేతలు, ఎన్నికలవేళ చేస్తున్న వాగ్దానాల పట్ల ప్రజలు అప్రమత్తం కావాలి. ఉచిత వాగ్దానాలు సాధారణ బడ్జెట్‌ను మించి ఉంటున్నా యని, ఇలాంటి జనాకర్షక హామీలు గుప్పించడం తీవ్రమైన అంశమని గుర్తించాలి. గతంలో సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి అభిప్రయామే వెలిబుచ్చింది. ఇకనుంచైనా ఉచిత వాగ్దానాల వర్షం కురిపించే రాజకీయ పక్షాలను, నేతలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో నిలదీయాలి. తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి ప్రభుత్వానికి అవకాశం లేదు. గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడడం ఎలా అన్నదే ప్రస్తుతం ఉన్న సమస్య. ఎన్నికలకు ముందు ప్రజానిధులతో ఉచిత తాయిలాలు ప్రకటిస్తూ, ఉచిత హామీలిస్తున్న పార్టీల ఎన్నికల గుర్తును స్తంభింపజేయాలని, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అయినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ముందు మరోమారు ఈ సమస్య చర్చ కావాలి. ఉచితాలపై ప్రజలే నిలదీయాలి. మనకెందుకులే అని అనుకుంటే మనలను నిండా ముంచుతారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ ఏలుబడే చక్కటి ఉదాహరణ. ఎపిలో జగన్ పాలన కూడా అందుకు ఉదాహరణెళి. రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్న తీరును ప్రజలు చైతన్యవంతులయి ఎక్కడిక్కడ నిలదీయాలి.

ఈ ఎన్నికల్లోపే ఇది చేయగలమా? వచ్చే ఎన్నికల వరకైనా చేయగలమా? అన్నది ఆలోచించాలి. ఉచిత హామీలకు అయ్యే ఖర్చు సాధారణ బడ్జెట్‌ను మించిపోతోందని గతంలో సుప్రీం సిజె గా పనిచేసిన జస్టిస్ ఎన్‌వి రమణ చేసిన వ్యాఖ్యలు మననం చేసుకోవాలి. ఓటర్ల నుంచి రాజకీయ లబ్ధి పొందటం కోసం అనుసరిస్తున్న జనాకర్షణ విధానాలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. దీనిపై నిషేధం విధించాల్సి ఉంటుందని కూడా అప్పట్లో ఆయన అభిప్రాయపడ్డారు. ఇది చాలా తీవ్రమైన సమస్య అంటూ...మార్గదర్శకాలను రూపొందించాలని గతంలో ఎన్నికల సంఘానికి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం కూడా తనకుతాను నియమావళిని నిర్దేశించుకుని రాజకీయ పార్టీలను కట్టడి చేయాల్సి ఉంది. అధికారం కోసం... అధికార వనరులపై పెత్తనం కోసం రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలే ఈ ఉచిత పథకాలుగా చెప్పుకోవాలి. ఎపిలో నిరంతరాయంగా డబ్బుల పంపిణీ కార్యక్రమం మనకు కళ్లకు కనపడుతోంది. జగన్ తనతాత ముత్తాతలు సంపాదించిన ఆస్తి నుంచి పంచి పెడుతున్నట్లుగా ఎపిలో బొక్కసం ఖాళీ చేస్తున్నారు. కెసిఆర్ కూడా అప్పులతో ఆస్తులు సృష్టించానని చెప్పి తెలంగాణను అప్పుల కుప్పగా తయారు చేశారు. ఈ అప్పులు తేర్చడానికి వేలకోట్లు వడ్డీలకే చెల్లించాల్సి రావడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి నేతలను నమ్మితే మనలను మనం అంగట్లో అమ్ముకోవడం తప్ప మరోటి కాదు. అధికారంలోకి రావడానికి పథకాలు ప్రకటించడం.. అధికారం లోకి వచ్చాక దానిని నిలుపుకోవడానికి నగదు బదిలీ పథకాలు ప్రవేశ పెట్టడం బాగా అలవాటు చేసుకున్నారు. ప్రజలు చెమటోడ్చి పన్నులు కడితే అభివృద్ధి పనులతో సంపదను సృష్టించాల్సిన నేతలు సంపదనలు హారతి కర్పూరంలా హరించి వేస్తున్నారు.

మోడీతో సహా కెసిఆర్, జగన్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్ లాంటి సిఎంలంతా ఇందుకు అతీతులు కాదు. ఏదో విధంగా అధికారాన్ని కాపాడు కోవాలన్న లక్ష్యంతో చేస్తున్న పథకాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారు. విద్య,వైద్యం అందకుండా పోతోంది. రవాణా మార్గాలు నేటికీ అభివృద్ధి జరగడం లేదు. ఎన్నికలు వచ్చినపుడల్లా కొత్తకొత్త ఉచిత పథకాలు వచ్చి చేరుతు న్నాయి. ఖర్చుల భారం పెరగడంతో ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసేస్తున్నారు. అదేమంటే అభివృద్ధికి అప్పులు తప్పవంటున్నారు. దేశవ్యాప్తంగా నడుస్తున్న ఉచిత పథకాల వ్యాప్తిని చక్కదిద్దేందుకు చర్చించాలి. రాజకీయ పార్టీలను నిలదీయాలి. లేకుంటే వారు మనలను అప్పులకు బాధ్యులుగా చేయగల సమర్థులు.



## ఈ సంకెళ్ళ నవ భారతం - ఆ గణతంత్రం కాన శూన్యం

- శ్రీతేజ కలం

బాల్యం పచ్చదనమునకు దూరమవుతుంది
యవ్వనము సాంకేతికతలో చిక్కుకొంటుంది !!

నడివయస్సు నిలువునా మత్తులో ఓలలాడుతుంది
కాన వృద్దాప్యం ఆ వృద్దాశ్రమ వీధుల్లో వేచిచూస్తోంది !!

మేధాశక్తి పరదేశం పయనమవుతున్నది
ఓటు మందు విందులలో దారి తప్పుతున్నది
మానవాళి మొబైల్ ముందు తలదించుకుంటుంది !!

పచ్చని ప్రకృతి అడ్డదారులలో నరికివేయబడుతుంది
కళల సామర్థ్యం నోట్లకట్టలచే వెనకకు నెట్టివేయబడుతుంది !!


సరిదిద్దవలసిన రాజ్యాంగం రాజ్యమేలగలుగుతున్నదా
సరిచేయవలసిన రాజకీయం రంగులు మారుతున్నదా
సర్దుకుపోవలసిన ప్రజాస్వామ్యం సదా కన్నీరు పెడుతున్నదా !!!



- శశికాంత్ మెంచు
(91)789-316-9944

# మార్పు మంచిదే..!

- టీయూటీఎఫ్




తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పడిన తర్వాత విద్యాశాఖ గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల్లో ఉండడం అందులో సమూలమైన మార్పులు చేసే విధానంలో ఇప్పటికే ఒకసారి రివ్యూ పూర్తి చేయడం కొన్ని సమూలమైన మార్పులు తెచ్చే ప్రయత్నం చేయడం ఆశాజనకం.

రాబోయే రోజుల్లో సమూలమైన మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పేద మధ్యతరగతి విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందే విధంగా తగు చర్యలు గైకొంటూ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ దిశలో ప్రభుత్వం కొన్ని అడుగులు వేస్తున్నందుకు ఆశాజనకంగా ఉన్నది.

అందులో ప్రధానంగా 23 జనవరి 2024 నాడు రెండు ప్రొసీడింగ్స్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రొ.నం.2751/1 తేదీ:23-01-2024 ప్రకారం ఎప్పుడో తమ పదవీకాలం పూర్తిచేసుకుని ప్రభుత్వ నిబంధనల మేరకు వారి పదవీ కాలాన్ని మళ్లీ మళ్లీ కొనసాగించిన విద్యా కమిటీలను రద్దు చేయడం.

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పాఠశాల యాజమాన్య కమిటీకి ఎన్నికలు జరగాల్సింది కానీ జరగలేదు. ఈ ఉత్తర్వుల ప్రకారం అన్ని పాఠశాల యాజమాన్య కమిటీలు రద్దు అయినవి. అదేవిధంగా ప్రొ.నం.2751/2 తేదీ 23/01/2024 ప్రకారం ఎస్సెంసీ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. ఏదేమైనా న్యాయవివాదాలు ఏర్పడకుండా వీలైనంత తొందరలో ఎన్నికలు నిర్వహించి విద్యా కమిటీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీలకు పాఠశాల అభివృద్ధి చేయడంలో, విద్యా విషయక కార్యక్రమాల నిర్వహణలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగినది. ప్రభుత్వం వీలైనంత త్వరలో ఎన్నికలు నిర్వహిస్తుందని ఆశిద్దాం.

అదేవిధంగా ప్రభుత్వం మెమో నం. 456 తేదీ 23/01/2024 కు సంబంధించి ఎస్సీఈఆర్టీ లో రెండు సంవత్సరాల పైబడిన అన్ని రకాల డిప్యూటేషన్లు రద్దు చేయడం ఎస్సీఈఆర్టీని బలోపేతం చేసి వీలైనంతవరకు పరిశోధనకు సంబంధించిన విషయాలు నాణ్యమైన విద్య కొరకు అవసరమైనటువంటి చర్యలు చేపట్టాలి.

### జరగాల్సిన కార్యక్రమాలు:

ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అన్ని ఆవాసాలలో ఉన్న పాఠశాలలు నడిపించే ప్రయత్నం చేయడం. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించే విధంగా చర్యలు చేపట్టాలి. అంగన్వాడీలను పాఠశాలకు అనుసంధానం చేయడం,ప్రీ ప్రైమరీ లో వెంటనే ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టడం టీచర్ల నియామకాలు చేయడం. ప్రతి పాఠశాలలో పరిశుభ్రత కొరకు పారిశుద్ధ్య కార్మికులను నియమించడం.

అన్ని స్థాయిలలో పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో లభించినప్పుడు అందరికి సమ న్యాయం జరుగుతుంది.

విద్యార్థులు అన్ని రకాల అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అభివృద్ధి చెందుతారు. తక్షణమే ఆ విధమైనటువంటి అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- దామెర శ్రీనివాస్,
ప్రధానోపాధ్యాయులు, జి.ప.ఉ.పా.తిరుమలగిరి,
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్,
రాష్ట్ర సహాధ్యక్షులు.
8008677716

# బిసి వసతి గృహాలని పట్టించుకోని ప్రభుత్వం

**గత ప్రభుత్వం చేసిన బీసీ అభివృద్ధి ఈ ప్రభుత్వం చేయలేక పోతుంది**

**వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం ఏది**

**గాలికి వదిలేసిన బీసీ వసతి గృహాలు**

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క రోజు కూడా బీసీ వసతి గృహాలపై రివ్యూ మీటింగ్ పెట్టలేదు**

**బీసీలు అంటే కాంగ్రెస్ కు ఎప్పుడు చిన్న చూపే**

**కాంగ్రెస్ పార్టీ అంటేనే బీసీ వ్యతిరేక పార్టీ**

**వసతి గృహాలపై వెంటనే రివ్యూ మీటింగ్ పెట్టాలి వసతి గృహాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి**

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అరకొర వసతులతోనే నెట్టుకొస్తున్నారు. వీటి నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ కొరవడడం తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదన్న ఆరోపణలున్నాయి. సరుకులు సరఫరా చేసే ఏజెన్సీల తో కొందరు ఎస్‌డబ్ల్యూవోలు కుమ్మక్కై నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారన్న విమర్శలున్నాయి. వసతి గృహాల్లో వార్డెన్‌లు సక్రమంగా ఉండకకపోవడంతో విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపించి, చదువుల్లోనూ వెనుకబడుతున్నట్లు తెలుస్తోంది.

పేద విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు విద్యలో మెలకువలు పాటించి, ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన వసతి గృహాలు నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాయి. జిల్లాలో చాలా వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదన్న విమర్శలున్నాయి. ఇదిలా ఉం టే ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకే జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు ఉపయోగపడుతున్నాయ ని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్నట్లు ఎన్‌రోల్ చూపించి వసతి గృహాల్లో సీట్లు పొందుతున్నట్లు తెలుస్తోంది. మెస్ ఫీజులు మాత్రం హాస్టళ్లకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ మాత్రం ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు వెళ్తున్నట్లు ఆయా బీసీ హాస్టళ్ల ఎస్‌డబ్ల్యూవోలు చెబుతుండడం గమనార్హం. జిల్లాలో 25 బీసీ సాంఘీక సంక్షేమ హాస్టళ్లు, ప్రీమెట్రిక్ హాస్టళ్లు 16, పోస్టుమెట్రిక్ హాస్టళ్లు 9 ఉన్నాయి. వీటిలో 10 ప్రీమెట్రిక్ హాస్టళ్లలో బాలురవి 6 కాగా, నాలుగు బాలికల హాస్టళ్లు ఉన్నాయి. పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో 4 హాస్టళ్లు బాలురివి కాగా, 5 బాలికల హాస్టళ్లు ఉన్నాయి. పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో 956 మంది విద్యార్థులు ఉండగా, ప్రీమెట్రిక్ హాస్టళ్లలో 1,693 మంది విద్యార్థులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది బీసీలకు పెద్దపీట వేయడానికి అప్పటి గౌరవ కేసీఆర్ గారు తెలంగాణలో బీసీ కుల గణన రిజర్వేషన్ తీసుకొచ్చాడు తెలంగాణ లో 112 బీసీ కులాలకు రిజర్వేషన్లను వర్తింపజేస్తూ 2014 ఆగస్టు ఉత్తర్వులు జారీ చేసినది దీని ప్రకారం 112 వెనుకబడిన కులాలకు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం బీసీ ధృవీకరణ పత్రాలను జారీ చేయనుంది. ఉమ్మడి రాష్ట్రంలో 138 బీసీ కులాలకు రిజర్వేషన్లను అమలు చేయగా, వీటిలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినవి 112 కులాలు ఉన్నాయని గుర్తించినట్లు ప్రకటించింది. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనల మేరకు ఈ కులాలకు రిజర్వేషన్లను కల్పిస్తూ ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఇక్కడ కూడా అమలు చేస్తామని ఉత్తర్వుల్లో తెలిపింది. గ్రూపు ‘ఏ’లోని కులాలకు 7 శాతం, గ్రూపు ‘బీ’లోని కులాలకు 10 శాతం, గ్రూపు ‘సీ’లోని కులాలకు 1 శాతం, గ్రూపు ‘డీ’లోని కులాలకు 7 శాతం, గ్రూపు ‘ఈ’లోని కులాలకు 4 శాతం కలుపుకొని మొత్తం 29 శాతం రిజర్వేషన్లను ఖరారు చేసింది.

తెలంగాణ రాష్ట్రంలో బీసీ విద్యార్థుల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా విద్యార్థుల సౌకర్యాలను హాస్టల్లో అభివృద్ధికి మస్తు చారలు పెంచడానికి ప్రభుత్వం సన్న బియ్యం తో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడం విద్యార్థుల మెస్ ఛార్జీల పెంచడంఅనేకమైన మార్పులు తీసుకువచ్చిందివసతి గృహాల్లో ఆశ్రయం పొందుతూ ఉన్నత విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన మెస్, కాస్మోటిక్ చార్జీలను 25 శాతం పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వెల్ఫేర్‌తోపాటు మాడల్ స్కూళ్లు, కస్తూర్బా విద్యాలయాలు, సాధారణ గురుకులాలన్నీ కలిపి 3,214 హాస్టళ్లు ఉన్నాయి. ఇందులో 3వ తరగతి నుంచి పీజీ వరకు దాదాపు 8,59,959 మంది విద్యార్థులు ఆశ్రయం పొందుతూ విద్యనభ్యసిస్తున్నారు.



గత ప్రభుత్వం బిసి విద్యార్థుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ హాస్టల్ మెస్ వార్డెన్ రిక్రూట్మెంట్ విద్యార్థుల సౌకర్యాల కోసం కొన్ని కోట్ల కేటాయించింది నిరంతరం పర్యవేర్చడానికి ఒక మంత్రి తో కూడిన సబ్ కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడున్న ప్రభుత్వంలో బీసీ విద్యార్థులు తలెత్తుకొని జీవించారు కానీ తెలంగాణ రాష్ట్రం 2023 సార్వత్రిక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చింది అధికారంలోకి రాగానే బీసీ వసతి గృహాలు విద్యార్థులు అంధకారంలోకి వెళ్లిపోయారు సరైన సౌకర్యాలు లేక సన్న బియ్యం అందక సరైన దుప్పట్లు టైం కు భోజనం లాంటి ఎన్నో సదుపాయాలు లేక విద్యార్థులు ఎవరితోని చెప్పుకొని పరిస్థితిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మాత్రం బీసీలకు బీసీ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన కమిటీలు ఏర్పాటు చేస్తున్నాము ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామని గొప్ప గొప్ప స్పీచ్ లు ఇస్తున్నారు కానీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ లో ఒక్క నాయకుని కూడా మాట్లాడకుండా చేస్తున్నారు విద్యార్థుల సమస్యలపై ఏ ఒక్క విద్యార్థి నాయకుడు గొంతిత్తుతే టిఆర్ఎస్ పార్టీ తొత్తు అని ముద్ర వేస్తున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్నది విద్యార్థుల హరిగోశలే రాత్రిపూట కరెంటు పోవడం విద్యార్థులు చదువుకుందామంటే సరైన వసతులు లేకపోవడం మరెన్నో కారణాలు ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడుతుంది కానీ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మాత్రం కేసిఆర్ గారు అప్పులు చేశారు అంటూ కాలయాపన మాత్రమే చేస్తున్నారు అప్పులు చేసిన అభివృద్ధి చూపించాడు కానీ ఇప్పుడున్న ప్రభుత్వ మాత్రం డప్పు కొట్టుకునే విధంగా మాత్రమే ఉంది ఇకనైనా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు తక్షణమే స్పందించి బీసీ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేసి వసతి గృహాల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన భవనాలు నిర్మించి శాశ్వతమైన పరిష్కారాలు చేస్తూ ప్రతి బీసీ విద్యార్థి తలెత్తుకునేలాగా ప్రభుత్వం చేసినప్పుడే బీసీలకు ప్రభుత్వం పై నమ్మకం కలుగుతుంది.

తెలంగాణలో బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పై నమ్మకం పోవడ ఎవరికీ చెప్పుకోలేక అదే బీసీ గృహాలలో వసతి గృహాలలో చాలీచాలని బతుకులతో నిరంతరం హరికోశలు పడుతున్న బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఒక సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయలేదు ఒక రివ్యూ మీటింగ్ కూడా ఏర్పాటు చేసుకోవడం చాలా దురదృష్టకరం ప్రభుత్వం ఇకనైనా స్పందించి బీసీ వసతి గృహాలపై ఒక కమిటీ ఏర్పాటు చేసి తక్షణమే మంజూరైన బీసీ మెస్ ఫీజులు వెంటనే రిలీజ్ చేయాలి అలాగే తక్షణమే బీసీ విద్యార్థుల కోసం వసతి గృహాల్లో తక్షణమే తాగునీటి సమస్యను తీర్చాలి గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు తాగునీటి సమస్య అనేదే బీసీ గృహాలలో లేదు కానీ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఒక నెలలోనే తాగునీటి సమస్య అనేది ఒక దురదృష్టకరం ప్రభుత్వంపై వ్యతిరేకత రాకముందుకే తక్షణమే చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వంపై విద్యార్థులు మళ్లీ పోరాటానికి దిగుతారు.



- అంబటి తిరుపతి గౌడ్
కాకతీయ విశ్వవిద్యాలయం
9949055604



## అంగరంగ వైభవంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెలుతురు న్యూస్ తలకొండపల్లి:** రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి . అలాగే మండల ప్రజలకు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి గారు కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు మోహన్ రెడ్డి అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అజీమ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ వెంకటేష్, రమేష్ మల్లేష్, రామ్మోహన్ రెడ్డి, గణేష్, యాదగిరి, పాండు, శేఖర్ హరిలాల్, శేఖర్ అంజి. మండల కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనాల ప్రారంభోత్సవంలో సంగీత శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి,వెలుతురు న్యూస్:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి నూతనంగా నిర్మించిన మహిళ సమాఖ్య భవనం,మరియు ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హల్ (భోజన శాల) ను సర్పంచ్ సంగీత



శ్రీనివాస్ యాదవ్ , జడ్పీ కో ఆప్షన్ మాజీ బూర్ రహేమాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల్లో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాని సస్యశ్యామలం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి, ఉప సర్పంచ్ అజిజ్,వార్డు సభ్యులు యాదయ్య,శ్రీను,పెంటయ్య గౌడ్,విజయ్ కుమార్,శ్రీరామ్ ,జంగయ్య,గిరి కో ఆప్షన్ బుచ్చయ్య, లక్ష్మయ్య,నాయకులు మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,మోహన్ లాల్, ప్రకాష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,రాఘవేందర్ గౌడ్,సుధాకర్,శ్రీనివాస్ రెడ్డి,రమేష్,సంపత్, శ్రీశైలం, ప్రహ్లాద గౌడ్, రాధాకృష్ణ, రాజేందర్ రెడ్డి,గౌస్,కృష్ణ, మహిళ సంఘం అధ్యక్షురాలు శోభ, జుబేధా బేగం,కల్పన ,మంగమ్మ ,చంద్రకళ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి బీజేపీ పార్టీ ఆఫీస్ బస్‌స్టాప్‌లో జాతీయ జండా ఎగరావేసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు బొక్క బాల్ రెడ్డి ఈ సందర్భంగా



బాల్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన శుభదినం యావత్ దేశం 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటుంది మన భారతదేశం ప్రపంచ దేశాల కల్లా ఎంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. విట్టల్ శీను శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాసరెడ్డి పవన్ వంశీ విజయ్ రాజ్ పాల్ రెడ్డి అశోక్ రెడ్డి అరవింద్ తదితరులు పాలుగోన్నారు

## మహాత్ముల ఆశయాలను సాధించాలి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ (వెలుతురు):** మహాత్ముల ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జండా ఆవిష్కరించి మాట్లాడారు స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ అందాలని నాడు స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అనంతరం ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖానాపూర్‌లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెలుతురు న్యూస్, కల్వకుర్తి నియోజకవర్గం:** కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ వెంకట్రాంరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలందరికీ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం వారి ప్రాంతమైన కాలేశ్వరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామం కల్వకుర్తి నియోజకవర్గం పరిధికి సమీపంలో ఉండడంతో పాటు అతని అత్తగారి గ్రామం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో ఉందని దాంతో ముఖ్యమంత్రితో కలిసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. నియోజవర్గంలో మిగిలిపోయిన



అన్ని గ్రామాలకు సిసి రోడ్లు మిగతా అభివృద్ధి పనులు చేసేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పుకొచ్చారు. ఖానాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో గతంలో డంపింగ్ యార్డ్ నిర్మించేందుకు ప్రయత్నం చేసిన దాన్ని అప్పటి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయించానని, మళ్లీ ప్రస్తుతం స్మశాన వాటిక నిర్మించేందుకు అప్పటి ఎమ్మెల్యే మొగ్గు చూపారని, ఇక్కడి ప్రజల అవసరం మేరకు దాన్ని రద్దు చేయిస్తానని ఆయన తెలియజేశారు. అనంతరం గ్రామానికి మొదటిసారి వచ్చిన ఎమ్మెల్యేకు పలువురు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు లక్ష్మీదేవి రఘురాములు, డేవిడ్, రేణు రెడ్డి, స్థానిక ఎంపిటిసి సరిత గణేష్, సర్పంచులు శ్యాంసుందర్ రెడ్డి, దాసరి కిష్టమ్మ ,ఎంపిటిసిలు జోగు రమేష్, అంబాజీ, మాజీ ప్రజా ప్రతినిధులు శ్రీనివాసమూర్తి, భగవాన్ రెడ్డి, అజీమ్ ,జనార్ధన్, తిక్కల వెంకటయ్య, పబ్బతి వెంకటయ్య , గోరిగె వెంకటయ్య, స్థానిక నాయకులు యాదయ్య, శంకర్ నాయక్, రవి, నరసింహ, రామన్ గౌడ్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నేటి బాలలే రేపటి పౌరులు**

**మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్**

**ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ రావు**

**శంకర్‌పల్లి జనవరి 26 (వెలుతురు):** శంకర్ పల్లి మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో శుక్రవారం రోజున ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జి. మహేశ్వర్ రావుతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని అటు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు, కార్పొరేట్ నేషనల్



రెసిడెన్షియల్ సంస్థ పాఠశాలలోని రిటేల్ కోర్సును అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వోకేషనల్ కోఆర్డినేటర్ ప్రేమ్ జై సిరాజ్, వోకేషనల్ ట్రైనర్ వరుణ్, మహేశ్వర రావు తో కలిసి బహుమతులు, నగదు ప్రోచాకాలు, మెమోంటీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివప్రతీక్, యాదయ్య, బాలప్రభ, ఫాతిమా, స్వాతి శ్రీ, జగన్నాథం,



మధుసూదన్ రెడ్డి, అశోక్, శాంత లక్ష్మి, రంజిత్, ధనలక్ష్మి, సరిత, సబిత, పిటి రాఘవేందర్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం

### - కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:** కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం ఉంటుందని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారుడు నర్సిమ్మ ను శుక్రవారం ఏకాంత్ గౌడ్ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ లోగోను ప్రతి ఆర్టీసి బస్ కు, కనిపించిన గోడకు వేస్తూ ఎక్కడ తెలంగాణా కోసం టెంట్ వేసి ఉద్యమం చేస్తుంటే అక్కడికి వెళ్లి సంగిభావం తెలుపుతూ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న నర్సిమ్మ కి, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఉద్యమకారులను గౌరవించేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమ పార్టీ అని చెప్పుకొనే బిఆర్ఎస్ గడిచిన పదేళ్లలో ఏనాడూ తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడిన 50 రోజుల్లోనే తెలంగాణ జేఏసీ చేర్మెన్, తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన ప్రొఫెసర్ కోదండరాం కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు నర్సిమ్మ మాట్లడుతూ



పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ఉద్యమ కారులను ఏనాడూ గౌరవించలేదు అని, ఏనాడూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ భాస్కర్, దుర్గ స్వామి, పల్నాటి అశోక్, అశోక్, నాగరాజు , నవీన్, అల్వాల్ రమేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్ (వెలుతురు):** ఘనతంత్ర వేడుకలను పురస్కరించుకొని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఆడీకే జనార్ధన్ అధ్వర్యంలో కటేధాన్ బీజేపీ పార్టీ అవరణ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ కొండా విశ్వశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఘనతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు. భారత దేశానికి స్వాతంత్రం సాధించడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశం కోసం తమ ప్రాణాలను అర్పించడం జరిగిందన్నారు. దేశ ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎందరో మహానుభావుల పోరాట యోధులను స్ఫూర్తిగా వారి కలలను, ఆశయాలను, లక్ష్యాలను సాధించేందుకు దేశాన్ని ప్రపంచం లోనే విశ్వ గురు గ తీర్చి దిద్దేందుకు భారత దేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కార్పొరేటర్ పేర్కొన్నారు. అదే విధంగా దేశ యువత, విద్యార్థులు యువకులు రాజకీయ నాయకులు పఆ మహను భవులను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు వారి లక్ష్యాలను



సాధించేందుకు ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒకరు కృషి చేయాలని కార్పొరేటర్ వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## చందనవెల్లి భూసేకరణ అవకతవకలపై

# విచారణ జరిపిస్తాం..

### నిజమైన లబ్ధిదారులకు పరిహారం అందేలా చూస్తాను..!!
### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ

**చేవెళ్ల (వెలుతురు న్యూస్):** చందనవెల్లి భూ సేకరణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో జున్నా సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను భూ బాధితులు కలిసి గత ప్రభుత్వంలో వారికి జరిగిన అన్యాయం గురించి మొరపెట్టుకున్నారు. చందనవెల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 190 లో చేసిన భూసేకరణలో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తానని భూ బాధితులకు భరోసా ఇచ్చారు. ఎంజాయ్ మెంట్ సర్వే పేరిట భూమి లేని వారి పేర్లను భూ సేకరణలో చేర్చి నిజమైన రైతులకు పరిహారం ఇవ్వలేదని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేస్తూ ఈ గ్రామానికి వచ్చిన సందర్భంగా అప్పుడు కూడా భూ బాధితులు నా దృష్టికి తీసుకువచ్చిన విషయం తనకు గుర్తు ఉందని చెప్పారు.

ఎంజాయ్ మెంట్ సర్వే పేరిట రికార్డుల్లో లేని వారి పేర్లను చేర్చి భూసేకరణ పరిహారం అర్హులకు రాకుండా బోగస్ లబ్ధిదారులు తీసుకున్నారని దీనిపై విచారణ చేయాలని కోరిన భూ బాధితుల విజ్ఞప్తి మేరకు సమగ్ర విచారణ చేయిస్తానని వెల్లడించారు. భూములు కోల్పోయిన అర్హులైన లబ్ధిదారులకు రావలసిన పరిహారం డబ్బులను కొల్లగొట్టిన దళారులను ఉపేక్షించేది లేదన్నారు. సమగ్ర విచా రణ చేయించి వాస్తవాలు బయటికి తీసుకొస్తామని ప్రకటిం చారు. గ్రామంలో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం భూసేకరణ చేయగా భూములు కోల్పోయిన కుటుంబాలకు స్థానికంగా ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పరిశ్రమలు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు.

మంత్రుల పర్యటన సందర్భంగా గత ప్రభుత్వాల మాదిరిగా ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనలో ప్రజలకు నిర్బంధాలు ఉండవని చెప్పారు. ఈ సమస్య ఉన్న ప్రజలు నిర్భయంగా వచ్చి చెప్పవచ్చు అన్నారు.

ప్రజలు చెప్పిన సమస్యలు విని వాటిని పరిష్కారం చేస్తేనే అది ప్రజా ప్రభుత్వం అవుతుందన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రజలతో మాట్లాడకుంటే పాలన



జరగదని, ప్రజలు లేని పాలన అది పాలనే కాదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు వారి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా ప్రజలను కలుస్తారని, వారి పర్యటన సందర్భంగా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రజలు కలువచ్చని చెప్పారు.

రాష్ట్ర ప్రజలు స్వాతంత్రాన్ని స్వేచ్ఛగా అనుభవించడమే మా ప్రభుత్వ పాలన లక్ష్యమని, ఆ దిశగానే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన కొనసాగుతుందని వివరించారు. భూ పోరాటమే తన జీవితమని భావించిన గద్దర్ అన్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో నాతో పాటు చందనవెల్లి కి వచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చందన వెల్లి భూ బాధితుల సమస్య నా దృష్టికి వచ్చినప్పుడు గద్దర్ అన్న తప్పనిసరిగా గుర్తుకు వస్తారని చెప్పారు. జీవితమే భూ పోరాటం అని భావించిన గద్దర్ అన్నకు నిజమైన నివాళీలు అర్పించడం అంటే.. భూ బాధితులకు న్యాయం చేయడమేనని తెలిపారు.

### సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిప్యూటీ సీఎం కోరిన భూ బాధితులు

చందన వెల్లి గ్రామంలో చేసిన భూసేకరణలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను భూ బాధితులు వేడుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంజాయ్మెంట్ సర్వే తో అసలైన లబ్ధిదారులకు పరిహారం ఇవ్వకుండా బోగస్ లబ్ధిదారులకు పరిహారం ఇచ్చారని, దీంతో నిజమైన లబ్ధిదారులకు తీవ్రంగా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

భూసేకరణలో పట్టా దారులకు నాలుగు ఎకరాలు ఉంటే రెండు ఎకరాలు మాత్రమే రికార్డుల్లో చూపించి సగం భూమికీ మాత్రమే పరిహారం ఇచ్చారని మిగతా భూమికి ఇప్పటి వరకు పరిహారం రాలేదని వాపోయారు.

2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి ప్రత్యేక జీవో ద్వారా ఎకరానికి తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే పరిహారం ఇచ్చారని చెప్పుకొచ్చారు.

గత ప్రభుత్వంలో మంత్రుల పర్యటన సందర్భంగా భూ బాధితులను కలవకుండా పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, ఇప్పుడు మాకు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు భూ బాధితులు చేతులెత్తి దండం పెట్టారు.

చందన వెల్లి భూ బాధితులకు సహేతుకంగా శాస్త్రీయంగా నష్టపరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశారు. చందనవెల్లి గ్రామానికి పక్కన ఉన్న సీతారాంపూర్ లో 1148 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నదని, అక్కడ భూ బాధితులకు ఎకరానికి 21 లక్షల రూపాయల పరిహారం తో పాటు ఎకరానికి 121 చదరపు గజాల చొప్పున ఇంటి స్థలం పరిహారంగా ఇచ్చారని చంద్రవెల్లి లో కూడా ఇదే అమలు చేయాలని కోరారు.

రైతులు ఇచ్చిన భూముల్లో పరిశ్రమలు స్థాపించిన యాజమాన్యాలు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ఉప ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం

డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారిగా చంద్రవెల్లి గ్రామానికి విచ్చేసిన భట్టి విక్రమార్క గారికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పామెన భీం భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. హైతాబాద్ వద్ద క్రేన్ సహకారంతో భారీ గజ మాలను భట్టి విక్రమార్క మెడలో వేసి ఘనంగా సత్కారం చేశారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ప్రచార రథం ఎక్కించి భారీ ర్యాలీ తీశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, పిసిసి రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి కార్పొరేటర్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శంకర్‌పల్లి, జనవరి 26 (వెలుతురు):** 75 వ ఘనతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం నాడు శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ కార్యాలయం వద్ద స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ పథకాన్ని సేవా ఫౌండేషన్ ఆధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతు నేటి యువతి, యువకులు దేశ భక్తుల త్యాగాలను, ఆదర్శలను పాటించలన్నారు. ప్రస్తుతం సమాజం లో విలువలు, ప్రమాణాలు పడిపోతున్నాయి కాబట్టి ప్రజలందరు చట్టాలను తెలుసుకొని తమను తాము కాపాడుకోవలన్నారు. అనంతరం సామజిక కార్యకర్త గాయత్రి, మాజీ వార్డ్ మెంబెర్ యమ్. నాగమణి శాలువ కప్పి అభినందించారు. జెండా పండుగకు వచ్చినవారందరికి స్వీట్లను, పండ్లను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు జై. రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. వినేంద్ర చారి, సభ్యులు ఆంజనేయులు, రవీందర్, గంగాధర్, రవి, యమ్. శ్రీనివాస్, మరియు కౌన్సిలర్ తఫిక్, శివశక్తి సంస్థ ప్రెసిడెంట్ సాయి కుమార్ గౌడ్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, డాన్సర్ శ్రీకాంత్, విద్యార్థులు అభి, సులియా, అజర్, కాలనీ వాసులు జంగయ్య, నర్సింలు మరియు పూజారులు కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఫిర్జాదిగూడ వెలుతురు :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 25వ డివిజన్‌లోని వివిధ కాలనీలలో విహరిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ కమాన్, కమ్యూనిటీ హాల్,సాయి హిల్స్ కాలనీ,క్రాంతి కాలనీలలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లి మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినివిద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన 150 మంది విద్యార్థులకు 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి బహుమతులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వివిధ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు,మహిళ నాయకురరాళ్లు,నాయకులు,పెద్దలుకాలనీల వాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ ఏఎన్ఎంగా సత్యమ్మ..

### జిల్లాల్లో ఎల్లకొండ గ్రామానికి దక్కిన గౌరవం..
### కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవర్డ్ అందజేత...
### ఏఎన్ఎం సత్యమ్మను అభినందించిన నవాబ్ పేట్ వైద్యాధికారి రోహిత్...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** ప్రభుత్వ ఉత్తమ ఏఎన్ఎంగా సత్యమ్మ నిలిచారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామంలో ఏఎన్ఎంగా వైద్య సేవలు అందించిన సేవలకు గాను



ప్రభుత్వం ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న ఎల్లకొండ ఏఎన్ఎం సత్యమ్మను నవాబ్ పేట్ వైద్యాధికారి డాక్టర్ రోహిత్,తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నవాబుపేట్ మండలంలో.. 75వ గణతంత్ర దినోత్సవం

### ఆర్కతల గ్రామంలో గ్రామ సర్పంచ్ వడ్డె రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** గణతంత్ర దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు గర్వకారణంగా నిలుస్తుందని ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు, ఎంపిటిసి యాదయ్య, ఉప సర్పంచ్ సంగారెడ్డి అన్నారు.శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నవాబ్ పేట్ మండలం ఆర్కతల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వడ్డె రాములు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు.అనంతరం ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు,ఎంపిటిసి యాదయ్య,ఉప సర్పంచ్ సంగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించాక ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగం స్వయం పాలన దేశ స్థాపనకు ప్రతీక అని అన్నారు.గణతంత్రం రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రజాస్వామ్య సూత్రాలకు నివాళిగా పనిచేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తుందని చెప్పారు.అంతేకాక గణతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశ సాంస్కృతిక గొప్పతనాన్ని,భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మైపాల్,పంచాయతీ కార్యదర్శి ఉమా రాణి,వార్డు సభ్యులు స్వప్న,తలారి లక్ష్మి ప్రసన్న, భాగయ్య, దేవయ్య, విద్యాకమిటి కమిటి చేర్మెన్ అంజయ్య, రత్నయ్య, వెంకటయ్య, రాములు,బ్రహ్మారెడ్డి,టి. దేవయ్య, వి.అనంతయ్య, బాలరాజ్,టి.గోపాల్,వై. శేఖర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఈరోజు వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గౌరవ కమిషనర్ శ్రీ జాకీర్ అహ్మద్ చేతుల మీదుగా మరియు గాంధీ పార్క్ లో జరిగిన పతాక ఆవిష్కరణ కార్యక్రమం గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ గారి చేతుల మీదుగా జరిగింది.

ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకంక్షలు తెలియ చేశారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం ఆర్యవైశ్య భవనం లో జరిగిన పతాక ఆవిష్కరణ కార్యక్రమం, గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో.. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన జాతీయ జెండా పతాకావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గారు, ఎస్పీ కోటిరెడ్డి గారితో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన మున్సిపల్ సిబ్బందికి కలెక్టర్ ఉత్తమ పురస్కారాలు అందజేశారు. తన మున్సిపల్ పరిధిలో అవార్డులు అందుకున్న మున్సిపల్ సిబ్బందికి గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ లిచిగులపల్లి మంజుల రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న పరిగి సబ్జైల్స్ ఎం.రాజ్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ జైళ్ల శాఖలో విధి నిర్వహణలో భాద్యతయుతంగా విధులు నిర్వహిస్తూ అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ ఎం. రాజ్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల కార్యక్రమంలో జైళ్ల శాఖ డి జి పి డా.సౌమ్య మిశ్రా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు మరియు ఇదే రోజున వికారాబాద్ జిల్లా ఉత్తమ సేవా పురస్కారం కుడా తీసుకోవడం జరిగినది. ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు జైళ్లశాఖవర్గాలు పేర్కొన్నారు. ఈ పురస్కారాలు అందుకున్న పరిగి జైల్ సూపరింటెండెంట్ రాజకుమార్ ను జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డి. ఐ జి. డా. శ్రీనివాస్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డి. స్. పి రాంచంద్రం అభినందించారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తుర్కయంజల్,వెలుతురు:**
తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అరుణోదయ ఇన్ ఫ్రా గ్రూప్ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ అరుణోదయ ఇన్ ఫ్రా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కే. కిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి. నరసింహా, దానం భార్గవ్ కుమార్, సి హెచ్ చంటి, వెంకట్ రెడ్డి, శివ, దీపక్, మణి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా..

### మహిళకు తీవ్ర గాయాలు...

**కూకట్‌పల్లి, వెలుతురు:** అతివేగంగా వెళ్తున్న ఆటో అదుపు తప్పడంతో ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ లో గురువారం ఉదయం అతివేగంగా వెళుతున్న ఆటో అదుపు తప్పడంతో రోడ్డుపై నడుస్తున్న సూర్యకుమారికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆమెను అంబులెన్స్ సాయంతో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

### 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, అర్ధ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ మున్సిపల్‌లోని 33వ వార్డు బిటిఎస్ కాలనీ, సింగరపు రచయ్య కాలనీలో అదే విదంగా వికారాబాద్ లోని ఆలంపల్లి చౌరస్తా, ఆఫ్సర్ జంగ్ బాగ్, రామయ్య గూడా ఎం ఐ జి, న్యూ గంజ్ శివాలయం వద్ద, సెంట్రింగ్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన జాతీయ జెండాలతో పటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ సభపతి . గడ్డం. ప్రసాద్ కుమార్ నివాసం సాకేత్ నగర్ లో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్



శ్రీమతి. మంజుల రమేష్ , మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ కిషన్ నాయక్ , రత్నారెడ్డి గ,వహీద్ మియా, బస్వారాజ్, మురళి, రెడ్యానాయక్, దేవి, అసిఫ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్ ముదిరాజ్, కాలీద్,సురేష్,సిద్దయ్య,లక్ష్మణ్,సర్ఫరాజ్,కాపు మధుకర్,ఆనంద్, హాజీ పాషా, శేఖర్, రహీం, మల్లేశం, బుచ్చయ్య, జంగయ్య, లక్ష్మణ్, సత్యనారాయణ, దేవి, ప్రభాకర్ రెడ్డి, కిష్టారెడ్డి, సంతోష్ గౌడ్, ప్రవీణ్, నరేందర్, నవీన్ కుమార్,రాకేష్, ఇమ్రాన్, ప్రవీణ్,నాగరాజు, జీలన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

### "జనవరి 26 సందర్భంగా పాఠశాలకు రెండు కంప్యూటర్లు

## బహుకరించిన ఆర్గాన్ కంపెనీ యజమాన్యం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
చేవెళ్ల మండల పరిధిలోని అంతరం గ్రామంలో ఆర్గానో కంపెనీ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కరోనా సమయంలో విద్యార్థులు తమ తమ చదువును కోల్పోయి ఇంటి దగ్గరే ఉంటున్నటువంటి సమయంలో ఆర్గానో కంపెనీ యాజమాన్యం ముందుకు వచ్చి విద్యార్థులకు కనీస బేసిక్స్ నేర్పించాలనె ఉద్దేశంతో ట్యూషన్ స్కూల్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. అంతారం, మాలయపల్లి,వెంకన్నగూడ మొదలైన గ్రామాలలో ట్యూషన్ స్కూల్స్ ద్వారా



విద్యార్థులు బేసిక్స్ నేర్చుకుని ఎంతో ప్రయోజనం పొందారన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు.జనవరి 26 రోజున గ్రామానికి రెండు కంప్యూటర్లు అదేవిధంగా వెంకన్న గూడా,నవలయపల్లి,గ్రామాలకు కంప్యూటర్లు అందజేసి నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థులకు కంప్యూటర్ అవగాహన ఉండాలనే ఉద్దేశంతో కంప్యూటర్లు అందజేశామన్నారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు.విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు ఆర్గానో కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారన్నారు.

## ఆగస్టు 15న జనవరి 26న జాతీయ జెండా ఆవిష్కరించడానికి తేడా

### గణేష్ యూత్ అధ్యక్షులు దామర్లపల్లి పాండు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ యూత్ అధ్యక్షులు దామర్లపల్లి పాండు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఆగస్టు 15 రోజున జనవరి 26 రోజున త్రివర్ణ పథకాన్ని ఆవిరిష్కరించడానికి తేడా ఏంటో తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండా ఎగరవేస్తారని తెలియజేశారు. ఆగస్టు 15న త్రివర్ణ పథకాన్ని స్తంభం కింది భాగాన కట్టి పైకి లాగి ఎగరవేస్తారన్నారు.జనవరి 26న జాతీయ జెండాను రాష్ట్రపతి ఎగరవేస్తారు అని తెలియజేశారు. జనవరి 26న జాతీయ పతాకాన్ని స్తంభం పై భాగాన కట్టి జాతీయ పతాకాన్ని లాగి ఎగరవేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కావలి వెంకటేష్ బాబు,ఎండి పాషా,గణపురం నరేందర్,గణపురం బుచ్చయ్య, ఎన్ ప్రవీణ్ గౌడ్,గణపురం తరుణ్,తెలుగు మాణిక్యం,మాదిగ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆనందం ఆధ్వర్యంలో ఘనంగా నవాబుపేట్ మండలంలో 75వ గణతంత్ర వేడుకలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం నవాబ్ పేట్ మండలం అంబేద్కర్ సంగం మండల అధ్యక్షులు ఆనందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారి విగ్రహాలకు పూలమల వేసి అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగరేసి వందన సమర్పణ చేసారు. ఈ సందర్బంగా వేడుకకు హాజరైన పెద్దలను, విద్యార్థులు, యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారత రాజ్యాంగం అన్నారు. గణతంత్ర స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశాభివృద్ధికి కృషి చెయ్యాలని చెప్పారు.రాజ్యాంగం స్ఫూర్తితో ప్రతి పౌరుడు భాద్యతగా మెలుగుతూ సమాజంలో ఈ స్పూర్తిని పరిరక్షించేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి గణపురం ప్రసాద్,వట్టిమీనేపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కర్ణం రఘు,చిట్టిగిద్ద ఎంపిటిసి ఏక్బాల్,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు శేఖర్,ప్రకాష్,రాజు,లక్ష్మణ్,అనిల్,శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



### గణతంత్ర దినోత్సవ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్ వెలుతురు జనవరి 26:**
గణతంత్ర దినోత్సవ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో గొప్ప మహనీయులు త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి స్వతంత్ర సమరయోదంలో బ్రిటీష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేసి చివరగా 1947 ఆగస్టు15 వ తేదీన మన భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారు. స్వాతంత్రం అంటే బ్రిటీష్ వారి కింద బందీలుగా కాకుండా మనకు మనం స్వతంత్రంగా బ్రతుకుతున్నాం. అయితే స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా మనకు సరైన పాలన విధానం,చట్టాలు,న్యాయలు, రాజ్యాంగాలులేవు. మనం ఎలా బ్రతకలో వేటిని అనుసరించాలో ఎవరితో ఎలా మెలగాలో మనకు ఎలాంటి హక్కులు ఉన్నాయో, తెలియజేసే చట్టాలు కానీ, రాజ్యాంగలు కానీ అప్పటికి ఆమోదం జరగలేదు. మనకు స్వాతంత్ర్య%శీ% 1947 15 ఆగస్టులో వచ్చినప్పటికీ మనం ఇంకా బ్రిటీష్ వారి పాలనా విధానాన్నే అనుసరిస్తున్నాం. అయితే ఈ రాచరిక బందీపాలనను అరికట్టాలని భావించిన ఎందరో మహానుభావులు రాజ్యాంగ నిర్మాణానికి దిశగా అడుగులు వేశారు. ఈ గొప్ప మేధావులు కలిసి ప్రపంచం నలుమూలల సందర్శించి దేశ విదేశాలు తిరిగి, విదేశాల రాజ్యాంగాలు ,చట్టాలు పరిశీలించి అందులోంచి కొన్ని మంచి అంశాలు పరిగణలోకి మన భారత రాజ్యాంగాన్ని లిఖిత పూర్వకంగా రచించారు. మన భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈ రాజ్యాంగాన్ని రచించడంలో డా. బి ఆర్ అంబేద్కర్ గారు కీలక పాత్ర పోషించారు.



డా బీ.ఆర్.అంబేద్కర్‌కి ముసాయిదా కమిటీని అప్పగించారు. ఈ లిఖితపూర్వక రాజ్యాంగాన్ని పూర్తి చేయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. అయితే 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ సభ ఆమోదించినప్పటికి 1950 జనవరి26 వ తేదీన ఉదయం10 గం,18ని, నుండి 395 అధికరణలు,22 భాగాలు,9 షెడ్యూళ్లుగా భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగాన్ని పూర్తి చేయడానికి సుమారుగా 64 లక్షల రూపాయలు ఖర్చు అయ్యింది.
భారత రాజ్యాంగం ప్రపంచంలోకెళ్ల అత్యంత పెద్దది, మరియు



దీనికి చేత్తో రచించడం జరిగింది. భారత దేశాన్ని సర్వసత్తాక లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, స్వతంత్ర,సాంఘిక, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, సమానత్వాన్ని, చేకూర్చడానికి జాతీయా సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతుత్వాన్ని పెంపొందించుటకు వీలుగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు అని అన్నారు.

రాష్ట్ర ప్రజలందరి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొల్చారం, జనవరి 26 (వెలుతురు న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదుట, యువజన సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారంలో తహ సిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ గౌస్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో శ్వేతాకుమారి, గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఉమాదేవి రాజా గౌడ్, సహ కార సంఘం ఎదుట చైర్మన్ నాగూరి మనోహర్ లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మాధ్యమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలలో విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, తహసిల్దార్ మహమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్, కొల్చారం సర్పంచ్ ఉమాదేవి రాజా గౌడ్, ఉప సర్పంచ్ నింగోల్ల చెన్నయ్య, ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్, సీఈవో కృష్ణ, నాయకులు ప్రభాకర్, రాములు, దేవన్నగారి శేఖర్, యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్లు, పంచా యతీ వార్డు మెంబర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఇస్లామీయా అక్బర్ ఉల్ ఉలూమ్ మద్రాసాలో

## ఘనంగా 75వ గణతంత్రం దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్, 26 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణము కరీంనగర్ కాలనీలో గల ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ మద్రాసా యందు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా మద్రాసా అద్యక్షుడు సయ్యద్ మంజూర్ హుసేన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ మద్రాసా అధ్యక్షులు సయ్యద్ జఫర్ హుసేన్ సహాబ్ ( పప్పు భాయ్ ) మరియు మహమ్మద్ అఫ్సర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్రాసాలో విద్యబోధన పొందుతున్న విద్యార్థులు జాతీయగీతం ఆలాపన చేశారు. అనంతరం మద్రాస్సాలో విద్యాబోధన చేస్తున్న విద్యార్థులు గణతంత్ర దినోత్సవం అంశంపై ఉపాన్యాసాలు ఇచ్చారు. అదేవిధంగా హాఫెజ్ ముహమ్మద్ జునైద్ నాతే కలాం వినిపించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మొహసిన్, అబ్దుల్ హక్, హాఫీజ్ మహమ్మద్ ముజామిల్, అయూబ్ భాయ్, హాఫీజ్ అబ్దుల్ హాఫీజ్, షకీల్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఎనగండ్ల గ్రామంలో భజన కుంకుమార్చన కార్యక్రమాలు

**కొల్చారం, జనవరి 26 (వెలుతురు న్యూస్):**
మెదక్ జిల్లా కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం మెదక్ జిల్లా సంగారెడ్డి శాఖ వారు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన పూజారులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భక్తులు ఎవరైనా తమ తమ గ్రామాలలో ఉపన్యాస కార్యక్రమం, భజనలు, కుంకుమార్చన పూజావిధులు, సత్యనారాయణ వ్రతం, గోపూజ, రామాయణ సప్తాహాలు వంటి కార్యక్రమాలు నిర్వహించుకొనుట కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం మెదక్ జిల్లా సంగారెడ్డి శాఖ వారికి దరఖాస్తు చేసుకుంటే తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఆయా పూజా విధులు నిర్వహిస్తామని తెలియజేశారు. కదా ఎన్ని గంటల గ్రామం నుండి రామ్ రెడ్డి అనే భక్తుడి దరఖాస్తు మేరకు శుక్రవారం యనగండ్ల గ్రామంలో ఉపన్యాసం, భజన, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మెదక్ జిల్లా సంగారెడ్డి శాఖ పూజారులతో పాటు గ్రామ సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీపీ మంజుల కాశీనాథ్, నాయకులు గౌరీ శంకర్, గ్రామ ప్రజలు, భక్తులు, స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్గోల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన తట్టు నారాయణ

**జహీరాబాద్, 26 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, తాలూకా గొల్ల కురుమ యాదవ సంఘం యువత అధ్యక్షులు రాజా రమేష్, జర్నలిస్ట్ అబ్దుల్లా, టోర్నమెంట్



నిర్వాహకులు అనిల్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి ,తాహెర్ ,మొయిజ్ ఖాన్ ,శ్రీనివాస్ రెడ్డి ,రవి, ఆనంద్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.


## హీరా ఫౌండేషన్ స్కూల్‌లో 26,27న 4వ సైన్స్ ఎగ్జిబిషన్

**జహీరాబాద్, 26 జనవరి వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోగల హీరా ఫౌండేషన్ స్కూల్ యందు 75వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా 4వ సైన్స్ ఎగ్జిహిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని హీరా ఫౌండేషన్ యజమాని ముఫ్తి అబ్దుల్ సబూర్ ఖాష్మి తెలిపారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, హాఫీజ్ పీర్ ఖాలేఖ్ అహ్మద్ సాబీర్ మరియు బస్వారాజ్, ఏం.ఇ.వో. హాజరై 4వ సైన్స్ ఎక్సహిబిషన్ ను ప్రారం భించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేటి కార్యక్రమంలో ముఖ్యంగా అరబిక్, సైన్స్, సోషల్, మాథ్స్, తెలుగు సబ్జెక్టులపై అవగాహనా పెంచడానికి



నిర్వహించడం జరుగుతుందని ఇందులో సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొనటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ఈ రోజు 5 గంటల వరకు ఉంటుందని అదేవిధంగా రేపు మధ్యాహ్నం ముగుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరారు.







సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు,పాల్గొన్న ఆయిల్ ఫెడ్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు.

## జూన్ నుండే నర్మెటలో ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేసి అశ్వరావుపేటకు పంపిస్తారు...

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**

**నంగునూర్ మండలం వెలుతురు జనవరి26:**
టీఎస్ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా చేయాలని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను అదేశించాం అత్యాధునిక టెక్నాలజీ,అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ని మన నర్మెట లో నిర్మించడం జరుగుతుంది ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ లో నూనె ఉత్పత్తి చేయడమే కాదు రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుండే నేరుగా మార్కెట్ లోకి పంపించడం జరుగుతుంది.
దీనికి కావాల్సిన 4 మెగా వాట్ల సెల్ఫ్ జనరేషన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.
వాడిన నీటిని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా రి సైకిల్ చేసే పద్ధతిని ఇక్కడ పెట్టుకోవడం జరిగింది.
గత మూడు సంవత్సరాల క్రితం ఆయిల్ పామ్ పంటను పెట్టిన రైతుల నుండి ఈ జూన్ వరకు పంట దిగుబడి రానుంది.
రానున్న జూన్ మాసం అంటే 5 నెలల్లో పంట ఉత్పత్తి ప్రారంభం కానుంది కనుక దాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.
రైతులు పండించిన ఆయిల్ పామ్ కు సంబంధించిన రవాణా ఖర్చును మీ వ్యవసాయ భూమి నుండి నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వరకు పామయిల్ ఫ్యాక్టరీ నే చెల్లిస్తుంది.
కేంద్ర ప్రభుత్వం పై కూడా ఆయిల్ పామ్ కు మెట్రిక్ టన్నుకు కనీసం 15 వేలు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నం. ఆపైన కూడా మద్దతు ధర ఇస్తే ఇంకా బాగుంటుంది.
కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఇంపోర్ట్ డ్యూటీ ని తగ్గించడం వలన విదేశాల నుండి మన దేశానికి పెద్ద మొత్తంలో దిగుమతి అవుతుంది.దీని ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని కోల్పోతున్నాం.
ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే ఆయిల్ పై సెస్ విధిస్తే మన రైతుల ఆయిల్ పామ్ కు ధర పెరిగి లాభం చేకూరుతుంది.
పామాయిల్ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు జూన్ నుండే మన నర్మెటలో ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేసి అశ్వరావుపేట కు పంపిస్తారు. సిద్దిపేట లో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ కు చెందిన అధికారిని అపాయింట్ చేశాం,మీ రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు చేస్తారు ఆయిల్ పామ్ లో అంతర్ పంటగా నాటు కోళ్లు,ఇతర పంటలను వేసుకొని అధిక ఆదాయం పొందాలిఅనీ ఈ సందర్బంగా హరీష్ రావు పేర్కొన్నారు.





## ప్రతి పౌరుడు తన హక్కులను ఉపయోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి వెలుతురు న్యూస్:**
75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడిందని అన్నారు. భారత ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ విపులంగా చర్చించి , సవరణలు చేసి ఆమోదించబడిన భారత రాజ్యాంగాన్ని అమలుపరచుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం అవతరించడం జరిగిందన్నారు. భారత ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని హక్కుగా పొందుటకు రాజ్యాంగం ద్వారా కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.

ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ , సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యక్రమం లో భాగంగా ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి , రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను డిసెంబర్ 9 నుండి అమలు పరచడం అయ్యిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 25 లక్షల పై చీలుకు ఉచిత బస్సు టికెట్లతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ప్రయాణ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ప్రభుత్వం వైద్య సహాయ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా జిల్లాలోని 566 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో 57 బృందాల ద్వారా 2,84,275 దరఖాస్తులను స్వీకరించి 1209 మంది సిబ్బందితో ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు రైతు భరోసా పథకం లో భాగంగా 2023-24 రబీ సీజన్ కు 2,95,796 మంది రైతులకు 322.76 కోట్ల రూపాలను కేటాయించడం జరిగిందని, ఇప్పటివరకు 1,68,085 మంది రైతులకు 95.48 కోట్ల రూపాయలను రైతులకు ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలుపుతూ ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీకి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయని, ఒక ప్రణాళిక ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కలెక్టర్ చెప్పారు.

ఆర్థిక పునరావాసం పథకం కింద 26 మంది దివ్యాంగులకు 17 లక్షల 50 వేల ఆర్థిక సహాయం కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 539 స్వయం సహాయక సంఘాలకు 28 కోట్ల 75 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా స్త్రీ నిధి ద్వారా 331 స్వయం సహాయక సంఘాలకు 6 కోట్ల 20 లక్షల రూపాయల చెక్కును ఆయన అందజేశారు.

గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పూడూరు ఆదర్శ పాఠశాల, వికారాబాద్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంఘం లక్ష్మీబాయి, కొత్తగడి రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్ లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.
ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారు లకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌లతో కలిసి కలెక్టర్ సందర్శించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రావు శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బైండ్ల విజయకుమార్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవా ప్రశంసపత్రం అందుకున్న చిరాగ్‌పల్లి ఎస్ఐ టి.నరేష్

**జహీరాబాద్, 26 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిసస్తున్న టి. నరేష్ పోలీస్ సేవా ప్రశంస పత్రం అందుకున్నారు. 26 జనవరిన సంగారెడ్డిలో నిర్వహించిన 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా పోలీస్ సేవ ప్రశంస పత్రంను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీచెన్నూరి రూపేష్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ టి. నరేష్ జిల్లా ఎస్పీ,కలెక్టర్ మరియు సంబంధిత ఉన్నతాధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.












## సేవా పథకం, ఉత్కృష్ట్ సేవా పథకం అందుకొన్న అధికారులకు అభినందించిన ఎస్ ఐ శ్రీకాంత్

**జహీరాబాద్, 26 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌లు రహేమాన్ మరియు ఏం ఏ సాజీద్, పోలీస్ కానిస్టేబుల్ జైపాల్‌లకు 26వ జనవరిన సంగారెడ్డి లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్‌ల చేతులమీదుగా సేవా పథకం, ఉత్కృష్ట్ సేవా పథకం అందుకొన్నారు. అదే విధంగా హెడ్ కానిస్టేబుల్ మారుతి ప్రశంస పత్రం పొందారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన అధికారులందరికీ జహీరాబాద్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

## అట్టహాసంగా గణతంత్ర దినోత్సవం

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ అండ్ కాలేజీలో 75వ రిపబ్లిక్ డే ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మణ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశం విభిన్న సంస్కృతులు సంప్రదాయాలతో



భిన్నత్వంలో ఏకత్వంగా ఉండటము చాలా గర్వించదగ్గ విషయమన్నారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఇచ్చిందని వాటిని తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ చేసిన మార్చ్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్టూడెంట్స్ టీచర్స్ పాల్గొన్నారు.



## విద్యార్థులు పట్టుదలతో చదివి 100 శాతం ఫలితాలు సాధించాలి

### రాష్ట్రంలోనే సిద్దిపేట అగ్రస్థానంలో నిలవాలి : మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట టౌన్ వెలుతురు జనవరి 26:**
సిద్దిపేట గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ ఏడాది నియోజకవర్గంలోని 2516 మంది పదవ తరగతి విద్యా ర్థులకు కేసిఆర్ డిజిటల్ కంటెంట్ ఈబుక్స్ పంపిణి చేస్తాం. డిజిటల్ కంటెంట్ పుస్తకాలతో పాఠాలు సులభంగా అర్థమవుతాయి. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలి. కష్టంతో కాదు ఇష్టంతో చదివి మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి. ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన సూచనలు ఇచ్చి చదువులో రాణించేలా చూడాలి. సిద్దిపేట నియోజకవర్గం 100 శాతం ఫలితాలు సాదించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవాలని నా తాపత్రయం



## తెలంగాణ సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సగర 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ని రాష్ట్ర సహాయ కార్యదర్శి గొల్లూరి రాములు విచ్చేసి ఆవిష్కరించారు. సగర నాయకులు మన సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాములు, సగర ఆత్మ గౌరవ ట్రస్ట్ మెంబర్ రాసార వెంకటేష్, దోసర్ల ఆంజనేయులు, నెర్ల కంటి నాగరాజు, గొల్లూరి సత్యనారాయణ, బల్లూరి శివ, శ్రీశైలం, గోపాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.







### ఉజ్వల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## 100 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ

**జహీరాబాద్, 26 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ నుండి బాగారెడ్డి స్టేడియం వరకు గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఉజ్వల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100మీటర్ల జాతీయ జెండాతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాల విద్యార్థులతో భారీ తిరంగా ర్యాలీ నిర్వాహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ తిరంగా ర్యాలీ నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశ్యం పిల్లలకు దేశ భక్తిపై అవగాహనా కల్పించడానికి అలాగే యువకులలో, మా కార్యకర్తలలో దేశం పట్ల ప్రేమ పెంపొందించడానికి నిర్వహించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజులలో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సభ్యులకు అలాగే పాఠశాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులకు నాయకులకు గణతంత్ర ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీ సరస్వతి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో

## రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

### దేశం కోసం ధర్మం కోసం ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే

**తూప్రాన్, వెలుతురు, జనవరి 26:**
దేశం కోసం ధర్మం కోసం ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే నేడు మన దేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని శ్రీ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్ ఉపాధ్యక్షులు జానకిరామ్ సిఅర్ అన్నారు. ద

శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్ ప్రధాన కార్యాలయం వద్ద ట్రస్ట్ సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సి.అర్.జానకి రామ్ మాట్లాడుతూ ఆత్మీయ భారత దేశ హిందూ బంధువులం దరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, అజాద్ చంద్రశేఖర్‌లాంటి ఎందరో మహాను భావుల త్యాగ ఫలితమే నేడు మనందరం గణతంత్ర దినోత్సవ వేడుకలు చేసుకుంటున్నామని తెలిపారు. భారతదేశంలో గణతంత్ర దినోత్స వాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపు కుంటారని అన్నారు.

ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం మన భారతీయుల ధర్మం అని అన్నారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బదులు



భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీహరి, ఎపురి రాజు బయ్యా, గెంట్యాల నాగరాజు, తాటి వెంకటేష్, ఇమాంపూర్ వెంకటేష్ గౌడ్, నివేధన్, రామునిగారి మహేష్ గౌడ్, తాటి విఠల్, నర్సొజీ, శ్రీశైలం, బద్రీ, కొత్త రామచంద్రం గుప్త, మాలే వీరయ్య గుప్త, మాలే నగేష్ గుప్త, పోల శ్రీనివాస్ గుప్త, మధు, నర్సింలు, స్వామి, నరేష్, స్వర్గం వెంకట నారాయణ లతో పాటు అర్.ఎస్.ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, బి.జే.పి, యువమోర్చ, హిందూ వాహిని, కర సేవకులు, ధార్మిక సంస్థల ప్రతనిధులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ఆర్టీసీ డిపోకు ఇందనం పొదుపు అవార్డు

### రిపబ్లిక్ డే నాడు డ్రైవర్ ఏ.మాల్సూర్ కు అవార్డు

### ఇంధనం పొదుపుచేసే సదుద్దేశంతో ఎన్నో జాగ్రత్తలు

### టీఎస్ ఆర్టీసీ సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్

**సూర్యాపేట వెలుతురు జనవరి 26:**
గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇంధనం పొదుపు అవార్డు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ ఆధ్వర్యంలో డ్రైవర్ ఏ.మాల్సూర్ కు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేసే సదుద్దేశంతో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా టీఎస్ఆర్టీసీని ఉత్తమంగా నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. పొదుపు చేస్తేనే ఇంధనం అని, పెరుగుతున్న వాహనాలు రవాణా అవసరాలకు అనుగుణంగా ఇంధన వినియోగం నానాటికీ పెరుగుతోందన్నారు. పొదుపు విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల సహజ వనరులు అంతరించి పోయే దశకు చేరుకుంటున్నాయని అన్నారు. మార్కెట్లోకి చాలా వరకు ఇటీవల డీజిల్, పెట్రోలుతో అవసరం లేకుండా విద్యుత్తుతో నడిచే వాహనాలు అందుబాటులోకి రావడం శుభ పరిణామం అన్నారు. దీని వల్ల కొంత మేరకు ఇంధనాన్ని పొదుపు చేసే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రయాణికులను చేరవేసే ఆర్టీసీ సంస్థ కొంత వరకు పొదుపు అంశాన్ని



పరిగణనలోకి తీసుకుంటోందన్నారు. ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు చేరవేసే ఆర్టీసీ సంస్థ ప్రతి సంవత్సరం పక్కాగా ఇంధన పొదుపుపై అవగాహన కల్పిస్తోందన్నారు. ఇంధనాన్ని పొదుపుగా వినియోగించే బస్సు డ్రైవర్లను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రత్యేకంగా అవార్డులు సైతం అందజేస్తూ, ఆయా డిపోలకు రివార్డులను సైతం ప్రకటిస్తోందన్నారు. ఇంధనం పొదుపు జరగాలంటే ప్రతి ఒక్కరు తాము నడిపే వాహన కండీషన్ ను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. అవసరం లేని చోట ఇంజిన్ను ఆన్లో ఉంచకూడదన్నారు. ప్రయాణించాలనుకున్నపుడే వాహనాన్ని స్టార్ట్ చేయాలన్నారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఇంజిన్ ను ఆఫ్ చేయాలన్నారు. తాము వినియోగించే వాహనం లీటరుకు ఎన్ని కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది, కంపెనీ ఇచ్చిన కండీషన్ పరిధిలో ఉందా అన్న విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. వాహన టైర్ల విషయంలో సైతం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందులో లోపాలున్నా ఇంధన వినియోగం ఎక్కువగా ఉంటుందన్నారు.

వాహనాన్ని పరిమిత వేగంతో నడపం వల్ల ఇంధనం తక్కువ ఖర్చువుతుందన్నారు. వీలైనంత వరకు ప్రజారవాణా వ్యవస్థపై ఆధారపడటం వల్ల వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించ వచ్చన్నారు. చిన్నచిన్న అవసరాలకు, కొద్దిపాటి దూరానికి సైతం వాహనాన్ని వినియోగించడం నేటికాలంలో పరిపాటిగా మారిందని, దీనిని నియంత్రించుకోవాలని సూచించారు. ఇంటివద్ద ప్రతీ అవసరానికి ద్విచక్ర వాహనాన్ని వినియోగించే బదులు సైకిల్, నడక ద్వారా వెళితే మెరుగైన ఆరోగ్యం మన సొంతమవుతుందన్నారు. ఇంధనాన్ని సైతం పొదుపు చేసినవారం అవుతామని అన్నారు.

## వెంకటాద్రిపాలెం కేశవనగర్ కాలనీలో హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చి నూతన మందిర ప్రతిష్ఠ

**మిర్యాలగూడ వెలుతురు జనవరి 26:**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని వెంకటాద్రిపాలెం గ్రామం కేశవనగర్ కాలనీలో గల హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చి నూతన మందిర ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. అదేవిధంగా చర్చి 8వ వార్షికోత్సవం



సందర్భంగా రెండు రోజుల పాటు ఉజ్జీవ సభలను నిర్వహించారు. స్థానిక పాస్టర్ వి.ఐజక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ హైదరాబాద్ కమిటీ ప్రెసిడెంట్ సిఎస్. మూర్తి, సత్తెనపల్లి, నల్లగొండ, హైదరాబాద్ చర్చిల పాస్టర్లు కె.సత్యం, పీఆర్.డేవిడ్, కె.మధుసూదన్ రావ్ లతో పాటు వివిధ ప్రాంతాలలో క్రీస్తు సేవలో ఉన్న పాస్టర్లు, స్థానిక సంఘస్తులు, వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ సి.ఎస్.మూర్తి వాక్య సందేశాన్ని అందించారు. ప్రపంచానికి ప్రేమను పంచిన క్రీస్తు సేవలో ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ దయ గుణాలతో జీవించాలని చెప్పారు. వెంకటాద్రిపాలెం గ్రామ సర్పంచ్ బైరెడ్డి అశోక్ రెడ్డి, వార్డ్ సభ్యులు చిన్నం రమేష్ బాబు, బిఆరెస్ నాయకులు ఆకుమర్తి వెంకన్న, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.





## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### జాతీయ జెండా ఆవిష్కరించిన చిందం నరసయ్య..

**కరీంనగర్ వెలుతురు జనవరి 26:**
కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి స్వతంత్రం వచ్చిన సమయంలో భారతదేశానికి స్వంత రాజ్యాంగం లేదన్నారు. దేశం కోసం ప్రత్యేక రాజ్యాంగం తీసుకొచ్చారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న వచ్చినందున, ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిరిపురం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మొగిలి, చిందం మహేష్, చిందం అంజి, నరాల ప్రవీణ్, బొంతల కళ్యాణ్ చంద్రతదితరులు పాల్గొన్నారు.



# కమ్మగూడలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కమ్మగూడ వెలుతురు జనవరి 26:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజున ఎంపిపిస్ కమ్మ గూడ లో ఘనంగా జరిగాయి కార్యక్రమానికి 19వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి కవిత శేఖర్ గౌడ్ గారు మరియు రంగారెడ్డి బీసీ కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు అంజయ్య గౌడ్, మరియు న్యూ సుభాష్ నగర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కాలనీ పెద్దలు హాజరు అయిన్నారు..వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత అవిచ్చిన్న మైన భారత దేశాన్ని ఒక పటిష్ఠమైన దేశంగా తీర్చిదిద్దుటకు అనేక మంది మేధావులు ఏకమై మనకు మనం పరిపాలన సాగించుటకు ఒక పటిష్ఠమైన దృఢమైన రాజ్యాంగం రచించుకొని ఆ రాజ్యాంగం ద్వారా పరిపాలన అందించాలని ఆలోచించి రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేసి ఎందరో మేధావు లను అందులో సభ్యులుగా చేర్చి సుమారు 2 సంవత్సరముల 11 నెలలు ప్రపంచం లో ఉన్న అన్ని దేశాల రాజ్యంగాలను అందులోని పాలన నియమాలను క్రోడీకరించి 1950 వ సంవత్సరం జనవరి 26 తేదీన భారత దేశానికి ఒక దృఢమైన రాజ్యాంగం అమలులోకి తెచ్చారు ఇట్టి రాజ్యాంగ రచనా కమిటీకి Dr.BR Ambedkar గారు నేతుత్వం వహించి భారతదేశం లో ఉన్న ప్రతి వ్యక్తికి సమన్యాయం జరిగేలా రాజ్యాంగ రూప కల్పన చేశారు అట్టి రాజ్యాంగం మూలంగా మన భారత దేశం ప్రపంచం లోకెళ్ళ అగ్రగామిగా



దూసుకెళుతోంది మన ముందు ఉన్న ఎన్నో ఆర్థిక ఆరోగ్య సవాళ్ళను ఎదుర్కొనే పటిష్ఠమైన స్థితిలో ఉంది మనదేశం అలాగే ప్రపంచ ఆధ్యాత్మిక దేశంగా గుర్తింపు పొందింది ....ఇంకా మన దేశం పురోగతి సాధించుటకు ప్రతి ఒక్కరూ కంకనబద్దులై అంకిత భావం ఉంటు దేశానికి సేవచేసే విధంగా ప్రతి పౌరుడు



సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూపతి దాసు ఉపాధ్యాయులు వేళంగిని మౌనిక మరియు కాలనీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జయెందర్ రెడ్డి, జీవన్ రెడ్డి వెంకటరెడ్డి ,వెంకన్న,హరి మొదలగువారు పాల్గొన్నారు.

# 317 జీవోను సవరిస్తారా? లేదా?

- స్కూళ్లలో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేస్తారా? లేదా?
- ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ నివేదిక తెప్పించి అమలు చేయండి
- పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించండి
- ఎంపీ ఎన్నికలయ్యాక నెలాఖరుకు కూడా జీతాలు రావు
- రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బుల్లేక దివాళా తీసింది
- ఉద్యోగులారా. బీజేపీని గెలిపిస్తేనే కేంద్రం నుండి అదనపు నిధులొచ్చే అవకాశం
- అత్యధిక స్థానాల్లో బీజేపీని గెలిపించండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- దేశ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది



**కరీంనగర్ వెలుతురు జనవరి 26:** ఉద్యోగుల జీవితాలను చిన్నాభిన్నం చేసిన 317 జీవోను సవరిస్తారా? లేదా? స్పష్టం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులు 317 జీవో వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఆయా కుటుంబాలన్నీ చిన్నాభిన్నామయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్కావెంజర్స్ లేకపోవడంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ దుర్వాసనతో కంపుకొడుతున్నాయని, టీచర్లు, విద్యార్థులే టాయిలెట్లు కడిగే పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ పోస్టులను వెంటనే భర్తీ చేస్తారా? లేదా? స్పష్టం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులకు డీఏ బకాయిలివ్వలేదని, కొత్త పీఆర్సీని అమలు చేయలేదని పేర్కొన్న బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే డీఏ చెల్లించడంతోపాటు కొత్త పీఆర్సీని అమలు చేయాలని కోరారు.

శుక్రవారం రోజున సాయంత్రం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) కరీంనగర్ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను బండి సంజయ్ ఆవిష్కరించారు. జిల్లా కు చెందిన ఉపాధ్యాయ సంఘం నేతలు పలువురు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తపస్ నేతలు మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరవు పెట్టారు. బదిలీల్లేక ఇబ్బంది పడుతున్నామని, డీఏలు కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. కొత్త పీఆర్సీని అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదన్నారు. జాతి పునర్ వైభవం పునర్నిర్మాణం కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అహర్నిశలు క్రుషి చేస్తూ బానిస చిహ్నాలను, దురాక్రమణ దారుల ఆనవాళ్లను ఒక్కొక్కటిగా తుడిచివేస్తూ దేశాన్ని ప్రపంచంలో బలమైన శక్తిగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు అందించే సహకారం కీలకమన్నారు.

రాష్ట్రంలోని ఉపాధ్యాయులు 2 ఏళ్లుగా పెండింగులోనున్న డీఏ బకాయిలు, సరెండర్ లీవులు, జీపీఎఫ్, రిటైర్ మెంట్ బెన్ పిట్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. పీఆర్సీ నివేదికను త్వరితగతిన తెప్పించుకొని అమలు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఆర్ధిక పరిస్థితి బాగోలేదని, ప్రభుత్వం జీతాలిచ్చే పరిస్థితి లేదన్నారు. రైతు బంధు నిధులు ఆపి ఈనెల ఉద్యోగులకు జీతాలు చెల్లించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ సంగతి దేవుడెరుగు, నెలాఖరుకు కూడా జీతాలిచ్చే పరిస్థితి ఉండబోదన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావాలన్నా, రాష్ట్రానికి కేంద్రం అదనపు నిధులు ఇవ్వాలన్నా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక ఎంపీ స్థానాల్లో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కట్టా రాజేశం, అంబటి వెంకన్న, వెంకటరమణారావు, శ్రీనివాస్, సుధాకర్, రామస్వామి ,కృష్ణ గోపాల్, ఉదయ్ కిరణ్ రావు, వి నరసింహారెడ్డి,కే ప్రభాకర్, శశిధర్ రెడ్డి, వాసు, వి రాధిక, జయ, వనిత కుమారి బొద్దుల సత్యం, పవన్ కుమార్, ప్రేమ్చంద్రారెడ్డి శ్రీధర్ రెడ్డి సత్యనారాయణ రావు రవి కిరణ్ సంపత్ అరుణ్ కరుణాకర్ రావు శ్రీనివాస్ రాజు అరుణ్ ఓదెలు కుమార్ రాజిరెడ్డి వేణుగోపాల శర్మ, వి అంజయ్య జి రాజేశ్వర్ దత్తాత్రి, రఘు, కే సత్యం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీ చైతన్యలో సస్య భారత్ - క్రీడలతోనే మానసిక వికాసం

**కొత్తపేట వెలుతురు జనవరి 26:** స్థానిక శ్రీ చైతన్య కొత్తపేట పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా జై కిసాన్ జై భారత అంశం పై కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా హాజరైన ఏ. జి.యం సతీష్ గారు. మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులలో సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాలతో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామును రూపొందిస్తారని తెలిపారు. విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల వస్త్రధారణ చేసి రైతుల గొప్పతనాన్ని చాటారు.

గురువారం రోజున స్పోర్ట్స్ డే వేడుకలు ముగింపు సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రియ గారు మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక వికాసం సాధ్యం అని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడలలో ప్రతిభ చాటిన విద్యార్థులను బంగారు పతకాలు, సర్టిఫికెట్స్ లతో అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. రవీందర్ రెడ్డి, కో. ఆర్డినేటర్ జితేందర్, పాఠశాల డీన్ రామశర్మ సి- బ్యాచ్ ఇంచార్జి సోమయ్య, పి.ఈ.టి శ్రీకాంత్ గారు, ప్రైమరీ ఇంచార్జ్ భాగ్యలక్ష్మి, ఎఓ గుణశేఖర్, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**అమీన్ పూర్ వెలుతురు జనవరి 26:** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.ఆర్.ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ, అశోక్ నగర్ ఆటో స్టాండ్, బీరంగూడ గుట్ట కమాన్, టైలర్స్ కాలనీలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించిన సంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ గౌ శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు.

# ఉత్తమ సేవా పురస్కారం అవార్డ్ అందుకున్న ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) టీ.లక్ష్మణ్ గౌడ్

**వెలుతురు రంగారెడ్డి జిల్లా జనవరి 26:** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కే శశాంక, అదనపు కలెక్టర్లు ప్రతి మా సింగ్, భూపాల్ రెడ్డి, మహేశ్వరం డిసిపి డి. సునీతా రెడ్డి ల చేతుల మీదుగా అవార్డు, ప్రశంస పత్రాన్ని అం దుకుంటున్న హయత్ నగర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) టీ లక్ష్మణ్ గౌడ్ అందుకున్నారు. సర్కిల్ పరిధిలో నకిలీ మద్యం అరికట్టడంతో పాటు గంజాయి అక్రమ రవాణాను అడుకట్టడంలో ఉత్తమ ప్రతిభను



కనబరిచి డిపార్ట్మెంట్ మంచి గుర్తింపు పొందడమే కాకుండా జిల్లా స్థాయి అవార్డు పంపిణీలో తనకు అవార్డు అందుకున్న అవకాశం కల్పించిన జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులకు, విధి నిర్వహణలో సహకరించిన తోటి అధికారులు, సిబ్బందికి రుణపడి ఉంటానని టీ లక్ష్మణ్ గౌడ్ తెలిపారు.

అవార్డును స్పిరిట్‌గా తీసుకొని మరింత ఉత్సాహంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.



# చింతోజు బ్రహ్మయ్య బాలసాహిత్య పురస్కారాలు అందుకున్న వరుకోలు లక్ష్మయ్య, బెజుగామ శ్రీజ

**సిద్దిపేట టౌన్ వెలుతురు జనవరి26:** డా.చింతోజు బ్రహ్మయ్య మెమోరియల్ ముస్తాబాద్ వారి 2023సంవత్సరానికిగాను బాల ప్రతిభా పురస్కారానికి వరుకోలు లక్ష్మయ్య సంపాదకత్వంలో వెలువడిన "గుర్రాలగొంది మువ్వలు" (బాలగేయాల సంకలనం) మరియు బెజుగాం శ్రీజ రచించిన "శ్రీజ పద్యలహరి"పద్య సంపుటి పుస్తకాలు ఎంపిక కావడం జరిగిందని ప్రముఖ బాలసాహితీవేత్త గరిపల్లి అశోక్ తెలిపారు.

ఇట్టి పురస్కారాలను సిద్దిపేటలోని మహాత్మాగాంధీ పార్క్ ఆవరణలో జాతీయ సాహిత్య పరిషత్ సిద్ధిపేట అధ్యక్షులు ఎన్నవెల్లి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి ఉండ్రాల రాజేశం మరియు శ్రీ వాణి సాహిత్య పరిషత్ అధ్యక్షులు శ్రీ పెందోట వెంకటేశ్వర్లు,బస్వ రాజ్ కుమార్ గచేతుల మీదుగా ప్రశంసా పత్రం, శాలువాతో పాటు, వేయి రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.

పురస్కారాలు అందుకున్నందుకుగాను ఇరువురిని కథాశిల్పి ఐతాచంద్రయ్య, గరిపెల్లి అశోక్, ఎడ్ల లక్ష్మి, సుధాకర్, కోణం పర్శరాములు తదితరులు అభినందనలు వ్యక్తపరిచారు.

# రియంబర్స్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చెయలి

## సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్

**సిద్దిపేట టౌన్ వెలుతురు జనవరి 26:** సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ మాట్లాడుతూ హాస్టల్ అసౌకర్యాల వల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం వెంటనే చర్యలు తిసుకోవాలి ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది చేయొద్దు ఇంటర్ డిగ్రీ విద్యార్థులను పరీక్షల టైంలో ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దు సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ మాట్లాడుతూ పరీక్షల టైంలో అధికారులు అన్ని కాలేజీలను యాజమాన్యానికి పిలిపిచ్చి ప్రభుత్వం వెంటనే విద్యార్థులను రావలసిన ఫీజులను రియంబర్స్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.



ఈ సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ కిష్టాపురం లక్ష్మణ్ బాబు ముదిరాజ్ శీను కృష్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ శ్రీహరి

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గణ తంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్ శ్రీహరి అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ



చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ, ఎంపీటీసీ గాలయ్య , వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,బాలురా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు. వంగరి రఘు, సూరపల్లి సరిత ,నేర్లకంటి లావణ్య, చెరుకుపల్లి భాస్కర్ ,ఎర్రోళ్ల వసంత, చిలివేరు పుష్పల ,చిలువేరు శారద ,చిలువేరు సుజాత, జకిడి సుదర్శన్ రెడ్డి, రాస మల్ల రాదా, ఉప్పరగొని యాదయ్య ,బానోతు బాలకృష్ణ ,ఎండి గౌసుద్దీన్ ఖురేషి, సురపల్లి మోహన్ ,పంచాయతీ కార్యదర్శి కొర్ర నరేష్, కారబర్ చంద్రకాంత్ పాల్గొన్నారు.

# 36వ డివిజన్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

## జెండా ఆవిష్కరించిన 36 డివిజన్ కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్

**కరీంనగర్, వెలుతురు జనవరి 26:** నగరం లో గల 36వ డివిజన్ మంకమ్మతోట గోపాల్ రావు బిల్డింగ్ వద్ద కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమం జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ 26 జనవరి 1950 లో మన రాజ్యాంగం ఆవిర్భవించిన రోజు ఇప్పటికి 74 సంవత్సరాలు గడిచిన, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, విలువలు, ప్రజల స్వేచ్ఛ



జీవన విధానానికి తొడ్పాటునందిస్తున్నా యన్నారు. ప్రజాస్వామిక పాలనతో అందరికి న్యాయం జరిగేలా రాజ్యాగం తీర్చిదిద్దారన్నారు. అందుకే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును ప్రభుత్వాలే గాకుండా మనమందరం పండగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ జయశ్రీ శ్రీనివాస్ తో పాటు నాగుల లక్ష్మి, అంజలి, రమ, ఉమ, శ్రీమతి, బ్రహ్మం వెంకట్,శంకర్, వేణు, కొత్త శ్రీధర్, గుండోజు లక్ష్మణ్, కర్ర రామలింగం, శ్యామ్, మురళి, మక్బుల్, ఇర్షాద్, అజీజ్, తాజ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

## కూకట్‌పల్లిలో వాడవాడల ఘనంగా జెండా పండుగ....



జాతీయ జెండాకు వందనం చేస్తున్న శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు తదితరులు...

**కూకట్‌పల్లి వెలుతురు:** కూకట్ పల్లి జంట సర్కిల్ పరిధిలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాడవాడలా త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు బండి రమేష్, వి. జగదీశ్వర్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు, కాలనీ అసోసియేషన్ వారు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బ్యాట్మెంటన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న అవనీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు శిరీష సత్తూర్ తదితరులు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఆకుల నరేందర్ తదితరులు...



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ తదితరులు..



జాతీయ జెండాకు వందనం చేస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేర్లింగంపల్లి నియోజకవర్గం కంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రవి కుమార్ యాదవ్ తదితరులు...



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూకట్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ పోలీస్ సిబ్బంది తదితరులు...



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస సమితి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృష్ణ తదితరులు..



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కూకట్‌పల్లి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు తదితరులు...



జాతీయ జెండాను ఎగరవేస్తున్న దీనబంధు కాలనీ సొసైటీ అధ్యక్షులు మాలోతు మహేందర్ నాయక్ తదితరులు..



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు...




జాతీయ గీతాలాపన చేస్తున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు....



జాతీయ జెండాకు వందనం చేస్తున్న టిపిసిసి అధికార ప్రతినిధి, టిపిసిసి సభ్యులు సత్యం శ్రీరంగం తదితరులు...



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కూకట్ పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్...



జాతీయ గీతాలాపన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి తదితరులు...



జాతీయ జెండాను ఎగరవేస్తున్న బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ తదితరులు...



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు తదితరులు...



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు....



జాతీయ గీతాలాపన చేస్తున్న కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు...



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తదితరులు...



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, నాయకులు ఉప్పల విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ తదితరులు...



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేష్ తదితరులు....



# పెన్నార్ కార్మికులతో 'కాట' సమావేశం

**అందరికీ అండగా ఉంటా**


**ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేద్దాం : కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు వెలుతురు జనవరి 26:** పటాన్ చెరు ఇండస్ట్రీస్ అసోసియేషన్ హాల్ లో పెన్నార్ కంపెనీ ట్రేడ్ యూనియన్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శ్రీ చకాట శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు కంపెనీలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజెయాలని కోరారు, ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్మికుల సంక్షేమానికి తామెప్పుడూ అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.




# తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఓఎస్డీని కలిసిన ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఓఎస్డీగా నియమితులైన సత్యనారాయణ గారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. తెలంగాణ ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం గురించి వివరించి ప్రభుత్వంలో ఎక్కడ అవినీతి ఉంటే అక్కడ ఆర్టీఐ చట్టం పోరాటం చేస్తుందని సార్ కు వివరించడం జరిగింది. ఓఎస్డిగారు దీనికి సానుకూలంగా స్పందించారు. ఈ



సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం – 2005 అనేది ప్రతి పబ్లిక్ అథారిటీ యొక్క పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి, ప్రభుత్వ అధికారుల నియంత్రణలో సమాచారాన్ని పొందేందుకు పౌరులకు సమాచార హక్కు యొక్క ఆచరణాత్మక పాలనను ఏర్పాటు చేయడానికి ఒక చట్టం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్రవంతి, బబ్లూ,భోగం విష్ణు, అఖిల, పాల్గొన్నారు.

## తూప్రాన్ పోలీస్ ఎస్ఐ శివానందంకు
# ఉత్తమ సేవా పురస్కారం అవార్డ్

**మెదక్, తూప్రాన్ వెలుతురు జనవరి, 26:** పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందించిన తూప్రాన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. శివానందం కు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బాలస్వామి ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్. ఐ శివానందం మాట్లాడుతూ ఉత్తమ



సేవా పురస్కారం అవార్డ్ రావడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని అన్నారు. తాను సాధించిన ఈ అవార్డ్ మరింత బాధ్యత గా మానవీయ కోణంలో ఫ్రెండ్లీ పోలీస్ గా ప్రజలకు మరింత చేరువగా ఉండి చట్ట ప్రకారం అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి న్యాయం జరిగే విధంగా ఉత్తమ కృషి చేస్తానని అన్నారు. ఇప్పటి వరకు తాను ఎక్కడ పని చేసిన అక్కడ మంచి పేరు వచ్చింది అని అన్నారు.



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరమల్ గూడ కాకతీయ స్కూల్లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కబడ్డీ,కోకో పోటీల్లో తమ తమ టీములతో కలిసి గెలుపొంది షీల్డ్ లను కైవసం చేసుకున్న సిహెచ్ ధైర్య దృశ్యం.**

**- వెలుతురు - రంగారెడ్డి జిల్లా**

# కరీంనగర్ నుండే బీజేపీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం

**ఈనెల 28న 20 వేల మందితో బీజేపీ కార్యకర్తల సమ్మేళనం**

**హాజరుకానున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

**కాషాయ కార్యకర్తలంతా హాజరై విజయవంతం చేయండి**

**వచ్చే నెల 5 నుండి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గ్రామాల వారీగా పాదయాత్ర**

**20 రోజుల్లో అన్ని మండలాల్లో పర్యటిస్తా**

**కేంద్రం ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చిందో పంచాయతీల వారీగా వివరిస్తా**

**ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే రద్దు చేశారు..**

**గవర్నర్ ను వ్యవస్థను కించపర్చిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదే**

**ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమల్లోనే బీఆర్ఎస్ నేతలున్నారు**

**పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ వెలుతురు జనవరి 26:** పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని కరీంనగర్ నుండే పూరించబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందులో భాగంగా ఈనెల 28న కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో 10 నుండి 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించబోతున్నామన్నారు.

శుక్రవారం రోజున సాయంత్రం ఎస్సారార్ కళాశాలకు విచ్చేసిన బండి సంజయ్ ఎల్లుండి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనానికి సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పనులను పరిశీలించారు. కేంద్ర హోంమంత్రి రాకను పురస్కరించుకుని పార్టీ నాయకులతోపాటు జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగంతోనూ చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. ఏమన్నారంటే

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎల్లుండి తెలంగాణకు వస్తున్నారు. మూడు క్లస్టర్ మీటింగుల్లో పాల్గొంటారు. ఎలక్షన్ మేనేజ్ మెంట్ మీటింగ్ లో పాల్గొంటారు. వీటితోపాటు చారిత్రక కట్టడాలను సందర్శిస్తారు.

అందులో భాగంగా ఈనెల 28న ఉదయం పాలమూరులో క్లస్టర్ మీటింగ్‌లో అమిత్ షా పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం ఒంటి గంటకు కరీంనగర్ చేరుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారు.

10 వేల నుండి 20 వేల మంది కార్యకర్తలు ఈ సమ్మేళనంలో పాల్గొంటారు. పార్లమెంట్ ఎన్నికలపై కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తారు. ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. కాబట్టి ఈ సమ్మేళనానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నా.

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళుతున్నాం. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చింది? ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందనే అంశంపై పూర్తి వివరాలను గ్రామాల వారీగా వివరిస్తాం.

ఫిబ్రవరి 5 నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యాత్ర ప్రారంభిస్తున్నా. గ్రామాల్లో పాదయాత్ర చేస్తా. సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లేటప్పుడు మాత్రం వెహికల్ లో వెళతా. దాదాపు 20 రోజులపాటు యాత్ కొనసాగిస్తా. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీల్లో పాదయాత్ర చేసి ప్రజలను కలుస్తా. కేంద్రం చేసిన కార్యక్రమాలను ఇంటింటికీ వివరిస్తా.

గవర్నర్‌పై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు రద్దు చేశారు.. గవర్నర్ వ్యవస్థను అవమానపర్చిన మూర?త్వపు పార్టీ బీఆర్ఎస్. ఒక మహిళా గవర్నర్ ను అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అవమానించారు. గవర్నర్ పర్యటనలకు ప్రోటోకాల్ పాటించలేదు. అధికారులను కూడా గవర్నర్ వద్దకు వెళ్లనీయలేదు.

రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన పార్టీ బీఆర్ఎస్. అందుకే ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఛీ ఛూ.. అని ప్రజలు తిరస్కరించారు. వాళ్ల అహంకారం తగ్గలేదు. ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమల్లోనే ఉన్నారు... క్షేత్ర స్థాయిలో ప్రజలు ఛీదరించుకుంటున్నారు.

గవర్నర్ అంటే రబ్బర్ స్టాంపులా ఉండాలనుకుంటున్నారు. రాజ్యాంగానికి లోబడి పనిచేసే వాళ్లు వాళ్లకు పనికిరారు. రాజ్యాంగాన్నే మార్చాలని అంబేద్కర్ ను అవమానించారు. ప్రపంచంలో అత్యున్నత ప్రజాస్వామిక దేశం ఏదంటే ఠక్కున ఇండియా పేరే చెబుతారంటే.. మన రాజ్యాంగం ఎంత గొప్పదో అర్థం చేసుకోవాలి.

ప్రపంచంలో అనేక దేశాలు తమ తమ రాజ్యాంగాలను మార్చుకున్నాయి.. కానీ భారత్ మాత్రం రాజ్యాంగాన్ని 105 సార్లు సవరించినా మౌలిక స్వరూపాన్ని మాత్రం మార్చకుండా చెక్కుచెదరకుండా ఉన్న గొప్పతనం మన రాజ్యాంగాని.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే. ఇంకా గుండా గిరి చేస్తాం..

ఇష్టమొచ్చినట్లు మాట్లాడతామంటే ప్రజలు బీఆర్ఎస్ నేతలపై తిరుగుబాటు చేస్తారు జాగ్రత్త.



# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**పతాక ఆవిష్కరణ చేసిన బిజెపి తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు తుళ్ల నరసింహా గౌడ్**

**తుర్కయంజాల్ వెలుతురు జనవరి 26:** శుక్రవారం రోజున 75వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా తుర్కయంజాల్‌లో బిజెపి తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు తుళ్ల నరసింహా గౌడ్ పతాక ఆవిష్కరణ జరిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పలుస శ్రావణ్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బచ్చి గళ్ళ రమేష్ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తూల వసంత మహిళా మోర్చా అధ్యక్షురాలు మారగోని సునీత బిజెపి ఉపాధ్యక్షులు మైలారం బాబు బిజెపి ఉపాధ్యక్షులు దేశగోని సురేందర్ గౌడ్ బిజెపి సెక్రెటరీ కోరే రాజు డి వెంకటేష్ గౌడ్ బీజేవైఎం జిఎస్ మారగోని విశాల్ గౌడ్ బూత్ అధ్యక్షులు మరి అన్న విశ్వనాథ్ గౌడ్ మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మైలారం లక్ష్మి బిజెపి కోశాధికారి స్వప్న ఇంకా కొంతమంది బీజేపీ కార్యకర్తలతో ఈ కార్యక్రమం జరుపబడినది.

# ఉత్తమ ఆరోగ్యకర్తగా బత్తిని మంగమ్మ

**ఉప్పల్ వెలుతురు జనవరి 26:** మేడ్చల్ జిల్లా శుక్రవారం రోజున గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామంతపూర్ ఉప కేంద్రంలో మహిళ




ఆరోగ్య కార్యకర్తగా పనిచేస్తున్న శ్రీమతి బత్తిని మంగమ్మ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి జిల్లాలొ జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో అందచేసిన్నారు.

కుటుంబ నియంత్రణ, ఆరోగ్య శిశు సంక్షేమ, వ్యాధి నిరోధక టీకాలు అసంక్రమిత వ్యాధి నిరోధక కార్యక్రమాలు ఇతర అంటూ వ్యాధుల నివారణలో ఘనసీయమైన సేవలు అందించినందున ఈ అవార్డు అందచేయటం జరిగినది. బత్తిన మంగమ్మ ఉత్తమ ఉద్యోగి వచ్చినందున ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌందర్య లత సిబ్బంది ఎండీ సిగ్మతుల్ల, కరుణదేవి, భోగ ప్రకాష్, నగేష్ , యాదమ్మ, పద్మ, ప్రమీల, ANMs మరియు ఆశ వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు.



# అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన టిఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎం హుస్సేని**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** సబ్ రిజిస్టర్ కార్యాలయం వల్లభ నగర్‌లో శుక్రవారం రోజున 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సబ్ రిజిస్టర్ అధికారి మరియు టిఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎం హుస్సేని (ముజీబ్) జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాజ్యాంగం రచించిన భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సేవలను గుర్తు చేసుకున్నారు.

యావత్ ప్రపంచంలో కేవలం భారత దేశంలో అన్ని మతాలకు సమానంగా గౌరవింపజేసే విధంగా రచించారు అని ప్రతి పౌరుడు తన ఓటు వినియోగించుకునే విధంగా వీలు కల్పించారని గుర్తు చేసుకున్నారు. జిల్లా సభ్యుడు బొల్లిగిద్ద శంకర్ మరియు వల్లభ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు.



# వైభవంగా గణతంత్ర దినోత్సవం

**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** శుక్రవారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం పతాక ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా ఎప్పటిలాగే సీనియర్ కెమిస్టులకు బెస్ట్ కెమిస్ట్ అవార్డ్‌లు ఇచ్చి ఘనంగా సత్కరించటం జరిగింది. ఇంతకు ముందు బెస్ట్ కెమిస్ట్ అవార్డులు పొందిన కెమిస్ట్ లకు ఫోటో లామినేషన్ లు ఇవ్వబడింది. ది తెలంగాణ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (TTCDA) వారు ప్రెసిడెంట్ డా,, పెండెం కృష్ణ కుమార్ కు మీటింగ్ లలో ఇచ్చిన గిఫ్ట్ లను డ్రా ద్వారా విచ్చేసిన కెమిస్ట్ లకు ఇవ్వడము జరిగింది. ఇవి కాకుండా కొన్ని డ్రా ద్వారా విచ్చేసిన కెమిస్ట్ లకు గిఫ్ట్ లు ఇవ్వడం జరిగింది విచ్చేసిన కెమిస్ట్ సోదరి సోదరులకు ధన్యవాదాలు..

# సహాయ వ్యవసాయ అధికార సంతోష్ కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**మెదక్, తూప్రాన్ వెలుతురు జనవరి, 26:** జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ గార్ల నుండి "ఉత్తమ సహాయ వ్యవసాయ



అధికారిగా ఘనపుర్ గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ ఎంపిక కాగా శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు.

## హిమాయత్ నగర్‌లో
# గణతంత్ర దినోత్సవ వేడుక

**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** శుక్రవారం రోజున భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని మిల్క్ ఓటి పార్క్ లో ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ మరియు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తిరంగా పథకాన్ని ఎగరవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. హిమాయత్ నగర్ డివిజన్ 'వై' జంక్షన్, చంద్ర నగర్, బగ్గీ ఖానా, రాజ్ మొల్లాహ్, మరియు స్ట్రీట్ నెంబర్ నైన్ వద్దా పథకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీగా బి ఆర్ ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com